నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 09, ఏప్రిల్ 2026 16 పేజీలు





# యాదాద్రిలో ఘనంగా స్వామివారి ఊరేగింపు సేవ

2వ...

యాదగిరిగుట్ట ఏప్రిల్ 8 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో బుధవారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక ఊరేగింపు సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి అమ్మ వాళ్లకు పంచామృతాలతో ఆలయ అర్చకులు చదివే వేదమంత్రాలతో పంచసూక్తలతో

# చక్రం తిప్పుతున్న.. విక్రమార్కుడు..!




## గ్రామ సమస్యలు గాలికి.... సొంత పనులపై మక్కువ ఎక్కువ



**పనుల నిమిత్తం కార్యాలయానికి వెళ్లే వారికి ఖాళీ కుర్చీ దర్శనం**

**అడిగితే ఫీల్డ్, లేదంటే మండల ఆఫీస్‌లో ఉన్న అంటూ సాకులు**

సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగం రాకముందు ఒక లెక్క..ఉద్యోగం వచ్చిన తర్వాత మరో లెక్క అన్నట్టుగా చివ్వెంల మండల కేంద్రంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి వ్యవహార శైలి ఉంది. సదరు పంచాయతీ కార్యదర్శి ఎక్కడ పనిచేసిన ఆదాయ మార్గాలు ఎక్కువగా ఉన్నచోట ఉద్యోగం చేసేందుకు అనేక విధాలుగా చక్రం తిప్పుతూ పబ్బం గడుపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాను ఎక్కడ పని చేసిన గ్రామంలోని సమస్యలు గాలికి వదిలేసి తన సొంత పనులు చక్కబెట్టుకునే ప్రయత్నంలోనే తల మునకలై ఉన్నాడని బాహాటంగానే విమర్శలు వస్తు న్నాయి. ఆయన మొదటగా సూర్యాపేట మండలం రామారం గ్రామపంచా యతీ కార్యదర్శిగా 12 ఏప్రిల్ 2019 విధులలో చేరాడు. రామారం గ్రామపంచాయతీలో పనిచేసిన సుమారు రెండు సంవత్సరాల కాలంలో ఏనాడూ ఆ గ్రామపంచాయతీ సమస్యలపై పట్టించుకున్న పాపాన పోలేదని ఆ గ్రామ ప్రజలు ఇప్పటికీ ఆరోపిస్తుండడం గమనార్హం.

సదరు కార్యదర్శి తమ గ్రామాన్ని వదిలి ఎప్పుడు వెళ్తాడు అని తాము ఎదురు చూసినట్లు పలువురు గ్రామ యువకులు పేర్కొన్నారు. ఆ తర్వాత అదే సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో సుమారు మరో మూడేళ్ల పాటు పనిచేసి 18 ఆగస్టు

2 లో..



2 లో..

# ఏడేళ్లుగా ఎదురుచూపులే

**కొత్తగా అందని పీఎం కిసాన్**

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త : జిల్లాలో రైతులు ఏడేళ్లుగా పీఎం కిసాన్ పథకం కింద నిధుల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ఇప్పటివరకు జిల్లాలో 22 విడతలుగా సుమారు 4.25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.485 కోట్ల నిధులు జమ అయినప్పటికీ, కొత్తగా అర్హత పొందాల్సిన రైతులకు మాత్రం నిధులు అందకపోవడం ఆందోళన కలిగిస్తోంది. 2019 తర్వాత కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన ఏ ఒక్క రైతుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం కిసాన్ నిధులు పొందే ప్రయోజనం లేకుండా పోవడంతో అనేక మంది రైతులు నిత్యం మీసేవ కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు.

ఇదిలా ఉండగాపథకం ప్రారంభమైన మొదటి సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో రైతులు లబ్ధి పొందగా, ఇటీవల కాలంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలు పెండింగ్‌లోనే ఉండిపోతున్నాయి. భూస్వామ్య రికార్డుల లోపాలు, ఆధార్ లింకేజీ సమస్యలు, బ్యాంకు ఖాతా ధృవీకరణలో తలెత్తుతున్న

నల్గొండ. ప్రతినిధి, ప్రభాతవార్త. మార్చి 8

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో కోటి 91 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.



2 లో..

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు.. మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడాన్ని దృష్టిలో ఉంచుకొని మాన్యం చెల్క పట్టణ

# ఇంటింటికీ పైప్ గ్యాస్

**పనులు వేగవంతం చేయండి!**

**నాలుగు మండలాల్లో పిఎన్‌జి అమలుపై కలెక్టర్ కీలక ఆదేశాలు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: జిల్లాలో గృహ వినియోగదారులకు సురక్షితంగా, నిరంతరంగా గ్యాస్ సరఫరా అందించేందుకు పిఎన్‌జి (పైప్ నేచురల్ గ్యాస్) పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు ఆదేశించారు.



2వ పేజీలో..

## చక్రం తిప్పుతున్న "విక్ర"మార్కుడు.!

### మొదటి పేజీ తరువాయి..

2024 రిలీవ్ అయ్యారు. బాలెంల పెద్ద గ్రామపంచాయతీ కావడం ఆయనకు అనేక విధాలుగా ఆదాయ మార్గాలు కలిసి వచ్చినట్లు తెలుస్తుంది. హైవే రోడ్డుకు ఆనుకుని ఉన్న భూములకు రియల్ ఎస్టేట్ వెంచర్ల ద్వారా అక్రమ మార్గంలో లక్షల రూపాయలు వెనకేసుకున్నట్లు బాలెంల గ్రామ ప్రజలు చెబుతున్నారు. అదీ చాలక గ్రామపంచాయతీ నిధుల నుండి వివిధ పనులు చేసినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి సుమారు రూ.1.53,000 లక్షలు తన సొంత అకౌంట్ (......5853)కి జమ చేసుకోవడం చూస్తుంటే ఆయన గారి అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం పని చేస్తున్న చివ్వెంల గ్రామం తన సొంత మండలం కావడంతో ఇంకా కలిసి వచ్చినట్లు అవగతం అవుతుంది. ఏ ఒక్కరోజు కూడా గ్రామపంచాయతీ కార్యాలయంలో పూర్తి స్థాయిలో ఉండి విధులు నిర్వహించిన దాఖలాలు లేవు అంటే అతిశయోక్తి కాదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలకు ముందు చివ్వెంల గ్రామపంచాయతీలో ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా సాగిందని పలువురు పేర్కొంటున్నారు. మురుగు కాలువలు తీయించక పోవడం, చెత్త ఊడిపించకపోవడం, వీధిలైట్లు వేయించకపోవడం, చేతిపంపులు రిపేర్, వేసవికాలంలో నీటి ఎద్దడి సమస్య పరిష్కరించడం గాని ఏరోజు స్పందించలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. వేసవికాలంలో నీటి సమస్యపై జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు సైతం గ్రామ ప్రజలు కోరుకున్నారంటే ఆయన గారి పనితనం ఏవిధంగా ఉందో తెల్లతెటం అవుతుంది. అంతేకాకుండా కార్యాలయంలో సంతకం చేసి వారి స్వగ్రామం పక్కనే ఉండడంతో అక్కడికి వెళ్లి తన సొంత పనులు చక్కబెట్టుకుంటారనే విమర్శలు గుప్పుమంటు న్నాయి. అవినీతి అక్రమాలకు పాల్పడడమే కాకుండా గ్రామ సమస్యలు పట్ల పట్టింపులేని పంచాయతీ కార్యదర్శిని తొలగించి వేరొక పంచాయతీ కార్యదర్శిని తమ గ్రామానికి కేటాయించాలని చివ్వెంల గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## ఏడేళ్లుగా ఎదురుచూపులే..

### మొదటి పేజీ తరువాయి..

ఇబ్బందులు ప్రధాన కారణాలుగా తెలుస్తున్నాయి. దీంతో నిజంగా అర్హులైన రైతులు కూడా పథకం ప్రయోజనాలకు దూరమవుతున్నారు. జిల్లాలోని అనేక మండలాల్లో రైతులు దరఖాస్తులు సమర్పించి నెలలు గడిచినా, తమ పేర్లు లబ్ధిదారుల జాబితాలో చేరకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు సంఘాలు కూడా ఈ విషయంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదని ఆరోపిస్తున్నాయి. ఇక మరోవైపు, ఇప్పటికే నిధులు పొందుతున్న కొంతమంది రైతులకు కూడా విడతల జమలో ఆలస్యం జరుగుతున్నట్లు సమాచారం. బ్యాంకు సాంకేతిక లోపాలు, డేటా సరిచేయడంలో జాప్యం వల్ల ఈ పరిస్థితి నెలకొన్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాలో మొత్తం 4.25 లక్షల మంది రైతులకు ఇప్పటివరకు రూ.485 కోట్ల నిధులు జమ కావడం పథకం విస్తృతిని సూచించినా, కొత్తగా చేరాల్సిన రైతులు బయట పడిపోవడం పథకం అమలులో లోపాలను బహిర్గతం చేస్తోంది. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు ఈ పథకంపై ఎక్కువగా ఆధారపడుతున్న నేపథ్యంలో, వారికి నిధులు అందకపోవడం తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో, పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిశీలించి అర్హులైన ప్రతి రైతుకు పీఎం కిసాన్ నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మండల స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. అధికారులు మాత్రం పెండింగ్ కేసుల పరిశీలన కొనసాగుతోందని, త్వరలోనే అర్హులైన రైతులందరికీ నిధులు జమ చేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడిస్తున్నారు. అయినప్పటికీ, సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రైతులు ఇకపై ఆలస్యం కాకుండా తక్షణమే న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ప్రయోజనం పొందిన వివరాలు ఇలా...యాదాద్రి భువనగిరి జిల్లాలో 2019 నుంచిఇప్పటివరకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతుఖాతాలో నిధులు జమ ఇలా జరిగాయి. మొదటివిడ1,28,323 రైతులకు రూ.25.6646, రెండవ విడ 1,26,350 మంది రైతులకు రూ.25.27మూడవవిడత 1,24,093 మంది రైతులకు రూ.24.8186, నాలుగవ విడత 1,21,710 మందిరైతులకు రూ.24.342, ఐదవ విడత1,21,144 ఎందిరైతులకు రూ.24.226, ఆరో విడత 1,19, 803మంది రైతులకు రూ.23.9606, ఏడవ విడ1,16,890 మంది ల కు రూ.23.378, ఎనిమిదవవిడ1,15,583 మంది రైతులకు రూ.23.1166, తొమ్మిదవ విడత 1,14,648 మంది రైతులకురూ.22.9296, పదవ విడత 1,13,055 మందిరైతులకు రూ.22.611, పదకొండవ విడ1,07,975 మంది రైతులకు 21.5995, పన్నెండవవిడత 98,716 మంది రైతులకు రూ.19.7432,పదమూడవ విడత 91,086 మంది రైతులకురూ.18.2172, 14వ విడత 83,475 మందిరైతులకు రూ. 16.695, పదిహేనవ విడత 83,362మంది రైతులకు 11.809, పదహారవ విడత 64,803మంది రూ.12.96.పదిహేడవ విడత లో93020 వంది రైతులకు, 18వ విడత లో 98151 మంది రైతులకు రూ.19.63 కోట్లు, 19 విడత లో 93వేల711మంది రైతులకు రూ.18.74 కోట్లు, 20 విడతలో 90 వేల 495 మందికి 18.09 కోట్లు, 21 విడతలో 85వేల214 మంది రైతులకు 17.04 కోట్లు, 22వ విడతలో 85వేల 214 మంది రైతులకు గాను 17.04 కోట్ల రూపాయలు పీఎం కిసాన్ నిధుల కింద రైతుల ఖాతాలో జమ అయ్యాయి .జిల్లాలోమొత్తం 425868 మంది రైతులకు సుమారుగా రూ.485 కోట్లనిధులు రైతుల ఖాతాలో జమ అయ్యాయి.

## ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

### మొదటి పేజీ తరువాయి..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ నిధులతో పాటు, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, డాక్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాన్యం చెల్క యు పిహెచ్ సి కి నూతన భవనాన్ని నిర్మించడమే కాకుండా, అవసరమైన మెడికల్ సామాగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని. ఇంకా అవసరమైతే ఎక్కువ ఎక్విప్మెంట్ సమకూరుస్తామన్నారు. చుట్టుపక్కల ప్రజలు ,పెద్దవారు గర్భిణీ స్త్రీలకు, మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనువుగా ఉంటుందని ఇక్కడే అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తామని, పరీక్షలతో పాటు, అవసరమైతే ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రిఫర్ చేసే విధంగా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ప్రతీక్ ఫౌండేషన్, ఎల్వీ ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో మూడెకరాల స్థలంలో కంటి ఆసుపత్రిని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాన్యం చెల్క తో పాటు, చుట్టుపక్కల వార్డుల ప్రజలకు పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సొంతంగా 50 లక్షల రూపాయలను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇవ్వడం పట్ల ఆమె మంత్రిని అభినందించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్యతోపాటు, పేద ప్రజలకు వైద్యం అందించేందుకు మంత్రి చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆస్పత్రికి అవసరమైతే అదనపు సౌకర్యాలు, మెడికల్ ఎక్విప్మెంట్ కు సహకారం అందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

చుట్టుపక్కల ప్రజలు మెరుగైన వైద్యాన్ని ఈ ఆస్పత్రి ద్వారా పొందవచ్చని, ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది ఆవిధంగా పని చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య ఉత్సవాల్లో మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇక్కడ వివిధ రకాల టెస్టులను చేయడం జరుగుతుందని,ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్పీవీ వ్యాక్సిన్ ను అందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడారు. డిప్యూటీ మేయర్ అమీర్ అలీ ,ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ నరసింహ రావు నేత, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, యు పి హెచ్ సి డాక్టర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు

## ఇంటింటికీ పైప్ గ్యాస్..

### మొదటి పేజీ తరువాయి..

భువనగిరి, బీబీనగర్, చౌటుప్పల్, వలిగొండ మండలాల్లో పిఎన్జి సరఫరా ఏర్పాటు కోసం చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మినీ మీటింగ్ హాల్ లో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. గ్యాస్ పైప్లైన్ పనులు ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా కొనసాగాలని స్పష్టం చేశారు. పనులు త్వరితగతిన పూర్తిచేయడానికి రెవెన్యూ, మున్సిపల్, గ్రామపంచాయతీ శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పైప్లైన్ వేసే సమయంలో రోడ్ల తవ్వకాలు, డ్రైనేజీ, మరమ్మత్తుల సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పనులు చేపట్టాలని, ఎలాంటి లోపాలు లేకుండా గ్యాస్ సరఫరా అందేలా ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, సిటీ గ్యాస్ ప్రతినిధులు రమేష్, వంశీ, జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో ఘనంగా స్వామివారి ఊరేగింపు సేవ

### మొదటి పేజీ తరువాయి..

పంచ ఉపనిషత్తులతో సుమారు గంటపాటు అభిషేకం నిర్వహించారు అనంతరం స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్ప మాలికలతో సౌభాగమానంగా అలంకారం చేశారు ప్రతినిత్యం జరిగే కళ్యాణ ఘట్టాన్ని ఘనంగా ఆహ్లాదకర వాతావరణంలో ఆలయ అర్చకులు చదివే వేదమంత్రాలతో నిర్వహించారు అదేవిధంగా సాయంత్రం వేళ స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా ముస్తాబు చేసి ప్రత్యేక సేవలు అధృష్టపజేసి మంగళ వాయిద్యాలతో భాజా భజంత్రీలతో ఆలయ తీర్మాణ వీధులలో ఊరేగింపు చేశారు ఈ ఊరేగింపులో ఆలయ అధికారులు అర్చకులు వేద పండితులు పాల్గొన్నారు

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం ఏప్రిల్ 8, ప్రభాత వార్త

ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్ట్ ల వారి విధుల గురించి అడిగి తెలుసు కున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. తనిఖీ రిజిస్టర్లో కలెక్టర్ సంతకం చేశారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

## బడిబాటతో విద్యార్థుల నమోదు పెంపు

### మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ పాషా...

సత్తుపల్లి ఏప్రిల్ 8 ప్రభాత వార్త



ప్రధానమంత్రి శ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సత్తుపల్లిలో జయ శంకర్ బడిబాట కార్యక్రమాన్ని బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులకు విద్య ప్రాధా న్యత గురించి వివరించారు. దీని ద్వారా విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంపు, అలాగే పాఠశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ రెహానా కమల్ పాషా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి పిల్లవాడు పాఠశాలకు హాజరు కావడం అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఎన్. రాజేశ్వరరావు మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు పెంపు, డ్రాప్ఔట్లనివారణ, నాణ్యమైన విద్య అందించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఆర్. శైలకుమారి మాట్లాడుతూ ఈ పాఠశాలలో అత్యధిక అడ్మిషన్స్ ఇచ్చి నాణ్యమైన విద్యనుపొందాలనితల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రముఖులు కమల్ పాషా, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు ఉమా, రాణి కుమారి,సరిత మాజిద్, వెంకటలక్ష్మి అంగన్వాడీ టీచర్ కృష్ణకుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ " ఆర్డీఓ" కి వినతి పత్రం

**పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే చెల్లించాలి.**

**డా. చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్.**



**దేవరకొండ, ఏప్రిల్ 08, ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగేటటువంటి ఆందోళన కార్యక్రమాలలో భాగంగా దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి కి కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నటువంటి 8500 కోట్ల పీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని, ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ఆలోచనను విరమించుకోవాలని వినతి పత్రం అందజేయటం జరిగినది. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు 8500 కోట్లు తక్షణమే విడుదల చేసి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు మేలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. హైకోర్టు విద్యార్థుల నుంచే ఫీజులను వసూలు చేయాలనే విషయం చెప్పడం, పేద విద్యార్థులకు చదువుకు దూరం చేసేటటువంటి పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కేవలం ప్రభుత్వం తరఫున హైకోర్టులో వాదించేటటువంటి అడ్వకేట్ జనరల్, న్యాయవాదులు సరి అయిన వాదనలు ప్రభుత్వం తరఫున వినిపించక పోవడం వల్లనే ఈ తప్పిదం జరిగినదని. ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఇప్పటికైనా హైకోర్టులో ఇంప్లీడు పిటిషన్ వేసి పేద విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం తరఫు న్యాయవాదులు పేద ప్రజల విద్యార్థుల పక్షాన మాట్లాడి న్యాయం జరిగే విధంగా చేయాలని ఇప్పటికే సుప్రీంకోర్టులో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని చాలా తీర్పులు వచ్చాయి. బీసీ ఎస్టీ ఎస్సీ విద్యార్థులు చదువుకు దూరం కావద్దంటే ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ఆలోచనను ప్రభుత్వము విరమించు కోవాలి లేనియెడల పెద్ద ఎత్తున రాస్తా రోకోలు, ధర్నాలు, అనేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ నేత, డబ్బే కార్ పెంటోజి, గిరి వెంకటయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు సహదేవ్, బుర్రి వెంకన్న, బొమ్మగాని శివ గౌడ్, చేరిపల్లి జయలక్ష్మి, పున్న భిక్షమయ్య , భీమ గోని శివ గౌడ్, బొమ్మ శ్రీనివాస్ యాదవ్, లావుడియా భాష నాయక్, జిల్లా రాములు, యాదయ్య చారి, లలిత, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సలహా మండలి సమావేశంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, ఏప్రిల్ 08, ప్రభాత వార్త :**





తెలంగాణ సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన బుధవారం జరిగిన గిరిజన సలహా మండలి సమావేశంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని అటవీ ప్రాంత సమస్యలతో పాటు పర్యాటక రంగ అభివృద్ధిపై పలు అంశాలను చర్చించారు . వైజాగ్ కాలనీ ఎకోటూరిజం ప్రాజెక్టు: నాగార్జునసాగర్ వెనుక జలాల తీరాన ఉన్న వైజాగ్ కాలనీ ఎకోటూరిజం ప్రాజెక్టు పనులు ప్రస్తుతం నిలిచిపోయాయని, వాటిని తక్షణమే పునఃప్రారంభించాలని కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానిక గిరిజన యువతకు ఉపాధి పెరగడమే కాకుండా, దేవరకొండ పర్యాటక హబ్‌గా మారుతుందని పేర్కొన్నారు. అటవీ భూముల సమస్యలు: దేవర కొండ నియోజకవర్గంలోని అటవీ ప్రాంతాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను, ఇతర అటవీ సంబంధిత ఇబ్బందులను కమిటీ దృష్టికి తీసుకెళ్లి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అదేవిధంగా దేవరకొండ అటవీ ప్రాంతంలోని సహజ సిద్ధమైన ప్రదేశాలను గుర్తించి, మరిన్ని కొత్త పర్యాటక ప్రాజెక్టులను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లలు, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీ గిరిజనులకు "మంత్రి " పదవి ఇవ్వాల్సిందే.

**గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధి**

**కె. బాబు రామ్ నాయక్ డిమాండ్.**



**దేవరకొండ, ఏప్రిల్ 08, ప్రభాత వార్త :** లంబాడి గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ, గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధి కె. బాబు రామ్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 40 నుంచి 50 లక్షల మంది జనాభా కలిగిన లంబాడీ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో తక్షణమే సముచిత స్థానం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని , రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40 నుంచి 45 నియోజకవర్గాల్లో లంబాడీ గిరిజన సోదరులు ఏకపక్షంగా ఓటేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారని, ఈ ప్రభుత్వంపై గిరిజనులకు ఉన్న ప్రేమను గౌరవించి ఖచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. గత జూలై 2025లో ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ముందు లంబాడీ నేతలు చేపట్టిన ఆందోళన సందర్భంగా అగ్రనేతలు కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షీలు ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ఢిల్లీ వీధుల్లో మహిళలు, యువకులు తమ ఆత్మగౌరవం కోసం చేసిన పోరాట ఫలితాన్ని గుర్తించాలని కోరారు. రాబోయే క్యాబినెట్ విస్తరణలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా లంబాడీ గిరిజన ప్రతినిధికి మంత్రి పదవి కేటాయించాలని, ఒకవేళ ఇచ్చిన హామీని విస్మరిస్తే రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ, గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బాబు రామ్ నాయక్ హెచ్చరించారు.

# బేటి పడావో బేటి బచావో



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 07** ఆడపిల్ల చదువు సమాజానికి వెలుగు అనే సందేశాన్ని సమాజంలో వ్యాప్తి చేయడానికి బేటి పడావో బేటి బచావో కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో, విద్యాసంస్థలలో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం మండలంలోని నక్కలపల్లి ఉన్నత పాఠశాలలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, అంగన్వాడీ సూపర్వైజర్ అంజమ్మ మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు ఆరోగ్య నియమాలను పాటించాలని సూచించారు. సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నటువంటి సోషల్ మీడియా, సెల్ ఫోన్ వాడకం, మాదకద్రవ్యాల వినియోగం, బాల్య వివాహాలు, భ్రూణ హత్య, ఆడపిల్లల చదువు యొక్క ఆవశ్యకత వంటి అంశాలపై చిన్నారులకు అవగాహన కల్పించారు. రక్షణ కోసం ఉన్న చట్టాలను ఉపయోగించుకొని ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సబ్బిడి గూడెం, నక్కలపల్లి, పెద్దబావి గూడెం గ్రామాలకు చెందిన అంగన్వాడి విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# దేవుని మొక్కుకు వెళ్ళి ప్రమాదములో ఇద్దరు యువకుల మృతి

**దుఃఖ సాగరములో కుటుంబసభ్యులు, బంధుమిత్రులు**





**మేళ్ళచెర్వు ఏప్రిల్, 08 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మేళ్ళచెరువుకు చెందిన జనిగె నరసింహారావు (35), జనిగె సతీష్ (25) దురాజ్పల్లి దేవుని మొక్కు తీర్చుకునేందుకు 20మంది బంధుమిత్రులతో కలిసి బొలెరో వాహనములో దురాజ్పల్లి స్వామిదర్శనానిని వెళ్ళారు. తిరిగి వస్తుండగా మంగళవారం రాత్రి సూర్యాపేట సమీపంలో వెనుకనుంచి వస్తున్న డి.సి.యం. వాహనము డీకొట్టటముతో జరిగిన ప్రమాదములో ఈ ఇద్దరు యువకులు మృతిచెందారు. మేళ్ళచెరువులో కుటుంబసభ్యులు, భారీసంఖ్యలో బంధుమిత్రులు దుఃఖసాగరంతో భరించలేని బాధతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**డిండి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త,**



డిండి మండలంలో రాత్రి 12 గంటల సమయంలో బాపనకుంట దగ్గర డిండి సీఐ బీసన్న, ఎస్ ఐ సి హెచ్ బాలకృష్ణ లు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసుకున్నట్టు తెలిపారు. అదేవిధంగా ఇట్టి ట్రాక్టర్లకు ఎస్కార్ట్ గా వస్తున్న రెండు బైక్ లను గుర్తించి వాటిని దానికి పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసులు నమోదు చేసి వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వాటిని నడుపుతున్న ట్రాక్టరు డ్రైవర్లు, బైక్ డ్రైవర్ లపై కేసులు నమోదు చేయచేశామని, పట్టుకున్న ట్రాక్టరు లలో రెండు జేత్య తండ, రెండు ప్రతాప్ నగర్ లకు చెందినవని, వారిపై తదుపరి చర్య గురించి మైనింగ్ డిపార్ట్మెంట్ కు పంపించి కఠిన చర్యలు తీసుకుంటామని సిఐబ బీసన్న వివరించారు. ఎవరైనా అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

# నూతన తహశీల్దార్‌ను సన్మానించి.. సమస్యలు విన్నవించి



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త :** చిట్యాల మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం. విజయ్ కుమార్ ను చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, రైతులు ఆయనను తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రబీ సీజన్లో గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలించడంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. కొనుగోలు కేంద్రానికి వెళ్లేందుకు రహదారి సక్రమంగా లేకపోవడంతో వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ త్వరలోనే రహదారి సమస్యను పరిష్కరిస్తానని చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వలిగొండ సోమయ్య, వలిగొండ సత్యనారాయణ, రైతులు మెట్టు వెంకటేశం, యాదయ్య, అంజయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్య స్వామిని సన్మానించిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు....



**.ఆలేరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**
ఆలేరు మండలం దక్షిణ కాశి కొలనుపాక కోమట్ల మఠం వాసవి కన్యకా పరమేశ్వరి సైత నగరేశ్వర స్వామి ఆలయంలో ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి రమేష్ గుప్తా చేతులమీదుగా డాక్టర్ వంగపల్లి అంజయ్య, ప్రముఖులను, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి అంజయ్య మాట్లాడుతూ. కొలనుపాక గ్రామంలో కోమట్ల మఠంలో నగజే నగేష్ నగరేశ్వర స్వామి సహిత కన్యకా పరమేశ్వరి విఘ్నేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్టించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఆర్యవైశ్యులు అందరూ కలిసి నిత్య పూజా విధానాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి రవీందర్ గుప్తా, దిడిగం వీరయ్య గుప్తా, నంగునూరు కృష్ణమూర్తి గుప్తా, మిరియాల ఉమేష్ గుప్తా, కాశెట్టి శ్రవణ్ కుమార్ గుప్తా, దిడిగం అంజయ్య గుప్తా, కస్తూరి అంజయ్య గుప్తా, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రం మంజూరు పట్ల హర్షం

**మోటకొండూర్, ఏప్రిల్ 08, ప్రభాత వార్త:**
మండలంలో నూతన గ్రామ పంచాయతీ పెద్దబాయి,శాఖపల్లికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించడం పట్ల సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మాటూరు పెద్ద గ్రామపంచాయతీ లో కలిసి ఉండటం వల్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో చాలా ఇబ్బందులు ఎదురైనాయని ప్రస్తుతం మాకు నూతన కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల చాలా సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 8 ప్రభాతవార్త**
అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి



గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో నిర్వహణ, అంగన్వాడీ టీచర్లు అందిస్తున్న సేవలను ఆయన సవంగ్రంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో మొత్తం ఎంతమంది పిల్లలు నమోదు అయ్యారని , ప్రతి రోజు పిల్లలు ఎంత మంది అంగన్వాడీ కేంద్రానికి వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పిల్లలకు ప్రతిరోజు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన ఆహారంఅందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు పిల్లలకు వడ్డించిన భోజనాన్ని స్వయంగా పరిశీలించి, ఆహార నాణ్యత, పరిశుభ్రత,ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో తనిఖీ చేశారు. ఆహారం తయారీలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు .చిన్నారుల పై ప్రత్యేకంగా దృష్టి సారించా లన్నారు. ప్రతిరోజు పిల్లలకు నిర్వహించే విద్యా, వినోద కార్యక్రమాలు ఏమిటి అని అందులో పని చేసే టీచర్లనుఅడిగి తెలుసుకున్నారు. పిల్లలతో స్వయంగా మాట్లాడి, ఏబీసీడీలు చెప్పించడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించారు. గర్భిణీలు, బాలింతలకు అందించే సేవలు కూడా సక్రమంగా ఉండాలని, వారికి అవసరమైన పోషకాహారం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



**నడిగూడెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**
మండలంలో యాసంగి ధాన్యం చేతికి వస్తున్నందున వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. సకాలంలో కేంద్రాలను ప్రారంభిస్తేనే ధాన్యాన్ని కేంద్రాలకు తరలించే అవకాశం ఉంటుందన్నారు. లేని పక్షంలో మధ్య దళారీలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తద్వారా నష్టపోతామన్నారు. ఏ ఏ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు అవసరము వెంటనే ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అంటున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో కూడా ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. మద్దతు ధర కల్పించాలని కొనుగోలు చేసిన అనంతరం 24 గంటల్లోపు పైకాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని రైతులు కోరుతున్నారు.

## గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేయాలని వినతి

**మునగాల , ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**
నరసింహులగూడెం గ్రామంలో రైతులు సుమారు 400 ఎకరాలలో విస్తీర్ణంలో సాగు చేసిన మొక్కజొన్న పంటకు వర్షాలు బారిన నష్టపోకుండా రైతులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గ్రామంలో ఏర్పాటు చేయాలని సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మార్క్ ఫెయిడ్ ఎండి తో మాట్లాడి రెండు రోజుల్లో గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న పండిస్తున్న రైతులను కలెక్టర్ అభినందించారు ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు, మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, వార్డు మెంబర్ మొగిలిచర్ల రమేష్, రైతులు షేక్ దస్తగిరి, ఎస్.కె సైదా, గొల్లపూడి వీరబాబు జూలకంటి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల మండల పోరం అధ్యక్షుడిగా సైదులు



**అనంతగిరి ఏప్రిల్ 08 ప్రభాత వార్త:**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నూతన ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షుడిగా ధారావత్ సైదులు, ఉపాధ్యక్షులుగా బచ్చు రాజ్యం, ప్రధాన కార్యదర్శిగా చిప్పల సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు గుండపంగు రమేష్ మాట్లాడుతూ నూతన పోరం తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు,ఉద్యమకాల సమయంలో జైలు జీవితం అనుభవించిన వారికి మద్దతుగా నిలవాలన్నారు.అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులందరినీ ఐక్యం చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం నూతన అధ్యక్షుడు ధారావత్ సైదులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ప్రతి ఉద్యమకారుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తనపై బాధ్యతను అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరాం నాయకులు ఏనుగుల యల్లేశ్వరరావు,కోదాడ మండలం అధ్యక్షులు కోళ్లూరి వెంకటేశ్వర్లు,తోటపల్లి నాగరాజు,కుడుముల రాంబాబు,గుండప్పంగు రవి కుడుముల శివ,రజిని తదితరులు పాల్గొన్నారు.




## న్యాయవాది హత్యకు కారణమైన దుండగులను శిక్షించాలి.



**కోదాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**
ఏపీలో యువ న్యాయవాది పూజారి ఎల్లయ్య హత్యను నిరసిస్తూ బుధవారం కోదాడలో న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. హత్యకు కారకులైన వారిని ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని, న్యాయవాది కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం పోరాడే న్యాయవాదులకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కోశాధికారి కోదూరు వెంకటేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ న్యాయవాదులు నాగార్జున, సుధాకర్ రెడ్డి, రంగారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, హేమలత, రంజాన్ పాషా, నాగుల్పాషా, హనుమంతరావు, పెద్దబ్బాయి, అబ్దుల్ రహీం,ఉయ్యాల నరసయ్య, రియాజ్, తాటి మురళి, రమేష్ బాబు, శరత్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## సిరిపురంలో బడిబాట




**నడిగూడెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**
మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు తమ పాఠశాలలో చేరాలని ఉపాధ్యాయులు కోరారు. ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులను కలిసి ఆరవ తరగతిలో ఉన్నత పాఠశాలలో చేరాలని ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్, ఉపాధ్యాయులకు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవస్థాన పరిశుభ్రతలో మేము సైతం

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 08 ప్రభాతవార్త**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఎస్పీఎఫ్ సిబ్బంది టీజీ ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా ఆదేశాల మేరకు బుధవారం కొండ పైనుండి వైకుంఠ ద్వారం మెట్ల దారి వరకు దేవస్థాన పరిశుభ్రతలు మేము సైతం భాగస్వామ్యం అవుతామని స్వచ్ఛ భారత్‌కీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన ఎస్పీఎఫ్ ఎస్ఐ శేషగిరిరావు మాట్లాడుతూ దేవాలయ పరిశుభ్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా మనం ఉపయోగించిన ప్రతి వస్తువు ఎక్కడపడితే అక్కడ ఆరవెయ్యకుండా చెత్త బుట్టలో మాత్రమే వేయాలని ఆయన భక్తులకు సూచించారు. పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యం బాగుంటుందని ఆయన అన్నారు.సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా సురక్షితంగా తరలించారు. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగాఈ కార్యక్రమం చేపట్టారు . కార్యక్రమంలో ఎస్ఐ రవి, ఏఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవూర, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

మండలంలోని తుంగతుర్తి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. పెద్దవూర ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి పెద్దవూర మండలం ఉమ్మడి తుంగతుర్తి గ్రామ పంచాయతీ లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చారు. 120 మందికి రక్త పరీక్షలతోపాటు, అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీ, షుగర్, బీపీ, గుండెకు సంబంధించి ఈసీజీ, 2 డీ ఈకో వంటి 10 రకాల పరీక్షలు ఉచితంగా చేశారు.సందర్భంగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ ఇప్పటికే మంలం లోని ఉచిత పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ను గుర్తించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని



అన్నారు. ఈ వైద్య శిబిరం లో డాక్టర్ ఆదిత్య,ఎంఎ త్రివేణి,ఎం ఎల్ హెచ్ పీ సావిత్రమ్మ,ఏఎన్ఎం శివలీల,ఆశా వర్కర్లు శివలీల,లింగమ్మ,సత్తెమ్మ,సైదమ్మ,జ్యోతి,సరోజ,కవిత,గ్రామస్తులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి.

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి అన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో అనుముల మండలంలోనిమదారి గూడెం, పేరూరు, వీర్లగడ్డ తండా, కొరివేను గూడెం, చలమారెడ్డి గూడెం, అన్నారం, ముక్కామల, శ్రీనాథపురం, చింతగూడెం, పాలెం గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి తగిన మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించే రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. అదేవిధంగా వడ్ల బస్తాకు 40.7 కేజీలు మాత్రమే తూకం వేయాలని తాలు లేకుండా చూడాలని రైస్ మిల్లుల దగ్గర ఏమైనా సమస్యలు వస్తే పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో



వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, ఏపిఎం లక్ష్మీనారాయణ, పేరూరు దేవాలయ చైర్మన్ రికల కొండారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ గౌస్ కోట నాగిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు రిక్కల వసంత సుధాకర్ రెడ్డి రమణ, పేర్ల వసుమతి, జానపాటి అనూష కట్ట లక్ష్మమ్మ, పురపాలక మల్లెడ్డి సీత వెంగల్రెడ్డి కుక్కల వెంకటయ్య, తగుల అంజయ్య, హరిబాబు మహిళ సంఘాల అధ్యక్షురాలు సభ్యులు సునీత అనిత రేణుక పోశం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మారుపాక నందికొండ వారి గూడెంలో ఐకెపి సెంటర్లు ప్రారంభం

నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 8

నిడమనూరు మండలంలోని మారుపాక, నందికొండ వారి గూడెంలో ఐకెపి సెంటర్లను ( ధాన్యం కొనుగోలు కేంద్రాలను ) బుధవారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం సెంటర్లను ప్రారంభించారు. రైతులు అకాల వర్షానికి తడవకుండా పట్టాలు కప్పుకోవాలని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసేటప్పుడు ఏ గ్రేడ్ వచ్చేటట్లు చూసుకోవాలని చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నందికొండ మట్టారెడ్డి, గ్రామ సర్పంచ్ సంతోష్ కుమార్, సురుగు శేఖర్, నందికొండ వారి గూడెం గ్రామ సర్పంచ్ శంకర్ గౌడ్, ఏపీఎం నర హరి, నరసింహ చారి, ఏఈఓ మహేష్, సైదులు సీసీ సంఘ బంధం అధ్యక్షురాలు నందికొండ నాగమణి, నాయకులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# ఫోటోకాల్ పాటించడం లేదని సబ్ కలెక్టర్ కు కౌన్సిలర్ల ఫిర్యాదు

మిర్యాలగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీలో నిబంధనలు ఉల్లంగించి, ప్రతిపక్ష పార్టీ (బీఆర్ఎస్)కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా, ఫోటోకాల్ పాటించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న తీరుపై మిర్యాలగూడ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, ఇలియాస్ ఖాన్, గుడిసె జానకమ్మ దుర్గాప్రసాద్, తిరుమలగిరి వజ్రం, రజనిఅంజన్ రాజు, అరుణసుధాకర్, సునీల్ కిరణ్, వడ్డేపల్లి శ్రీనివాస్, గంగుల బిక్షంయాదవ్, ఎర్రమళ్ళ దినేష్, గడ్డం దీపిక విజయ్ లు బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఇలియాస్, కౌన్సిలర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు ఇతర లబ్ధిదారుల ప్రయోజనాలు ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ అందించాలని, అధికారుల సమక్షంలో జరగాల్సిన పంపిణీ కార్యక్రమాలు కేవలం అధికార పార్టీ నాయకుల కన్ను సన్నల్లోనే జరుగుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం అధికారిక కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులకు వార్డు కౌన్సిలర్లకు ముందస్తు సమాచారం అందించాలని, కావాలనే బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేవలం అధికార పార్టీ



కార్యకర్తలు నాయకులకు స్వయంగా వాళ్ల కార్యాలయాల్లో లబ్ధిదారులకు పథకాలను పంపిణీ చేస్తున్నారని, ఫోటో కాల్ పాటించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ నిధులతో ఇచ్చే సంక్షేమ ఫలాలను ఒక పార్టీ సొంత పథకాలుగా చిత్రీకరిస్తూ అర్హులైన లబ్ధిదారులను అయోమయానికి గురి చేస్తున్నారని ఆయన అన్నారు. సబ్ కలెక్టర్ ఈ విషయాలపై జోక్యం చేసుకొని ఇకనుంచి ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులకు కౌన్సిలర్లకు అధికారికంగా ముందస్తు సమాచారం ఇచ్చేలా చూడాలని ప్రభుత్వ ఫోటో కాల్ ఖచ్చితంగా పాటించే విధంగా సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్, తాసిల్దారును ఆదేశించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు




# నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కన్స్యూమర్స్ కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ సభ్యుల ఓటరు జాబితా సిద్ధం

. నాగార్జునసాగర్ ప్రభాతవా ఏప్రిల్ 8.

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కన్స్యూమర్స్ ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ (సంఘమిత్ర స్టోర్స్) సభ్యులకు సంబంధించిన ఓటరు తుది జాబితా సిద్ధంగా ఉందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 31 12 2025 నాటికి అర్హులైన సభ్యుల యొక్క ఓటరు జాబితాను తయారుచేసి పెదవూర మండల రెవెన్యూ ఆఫీసు మరియు ఎంపీడీవో ఆఫీసు నందికొండ మున్సిపాలిటీ కార్యాలయము యందు, గ్రామ సచివాలయం రైట్ బ్యాంక్, మండల రెవెన్యూ ఆఫీసు మరియు ఎంపీడీవో ఆఫీసు మాచర్ల, సంఘమిత్ర కార్యాలయం హిల్ కాలనీ మరియు పైలాన్ కాలనీ నోటీసు బోర్డుల వద్ద సంఘ సభ్యుల పరిశీలనార్థం ఉంచినట్లుగా ఆయన తెలిపారు. ఇట్టి ఓటర్ల జాబితాను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నచో సంఘమిత్ర స్టోర్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి తేదీ 9 4 2026 సాయంత్రం 5 గంటల లోపు లిఖితపూర్వకంగా సమర్పించాలని కోరారు. గడువు ముగిసిన తర్వాత ఎటువంటి అభ్యంతరాలు స్వీకరించబడవని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలిపారు

# కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:



హాలియా మున్సిపాలిటీ లో నలుగురు కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి బుధవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. నాలుగు స్థానాల్లో ఇద్దరు పురుషులు ఇద్దరు, ఇద్దరు మహిళలు అయి ఉండాలని పేర్కొన్నారు. నలుగురు సభ్యులు మున్సిపల్ కౌన్సిల్లో ఓటర్ అయి ఉండాలని, 21 సంవత్సరాల లోపు వయసు ఉండరాదని తెలిపారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్లో మూడేళ్ల వ్యవధి తో పనిచేసిన అడ్వకేట్ కానీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లేదా స్థానిక సంస్థల్లో గెజిటెడ్ పోస్టుల్లో పనిచేసి రిటైర్డ్ అయి మున్సిపల్, పురపాలక పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం కలిగి ఉండాలని పేర్కొన్నారు. అల్ప సంఖ్యాక వర్గం అయ్యి ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బుద్దిస్ట్, పార్సిస్ కు చెందిన వారై ఉండాలన్నారు. అర్హులైన వారు సరైన ధ్రువీకరణ పత్రాలను జతపరిచి 13 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు

# కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం సస్పెన్షన్

కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:



కామేపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడిని ఐటీడీఏ అధికారులు సస్పెండ్ చేసినట్లు బుధవారం తెలిసింది.పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలుహెచ్ఎం పై సంబంధిత ఉన్నతాధికారుల కు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపిన అధికారులు అతనిని సస్పెండ్ చేస్తూఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.పలు ఆరోపణలు చేస్తూ ఉపాధ్యాయురాలు హెచ్ఎం పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో అతనిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం.ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ అయినట్లు తెలిసింది

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం

తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త

రబీ సీజన్‌లో వేలాది ఎకరాల్లో పండించిన వరి అమ్మకానికి సిద్ధంగా ఉన్నా ప్రభుత్వం నేటి వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం పట్ల బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ రైతు దగ్గుల శ్రీనివాసరెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు. వరి కు తల్లాడ మండలం కేంద్ర బిందువు కాగా గతంలో మండలంలో 12 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా నేటి వరకు ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయం అన్నారు. రబీలో వేసిన వరి పంటకు సక్రమంగా నీరు రాకపోగా, పంట దిగుబడి కూడా తగ్గిందని, అయినా వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతు వరి పంట వేయగా పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొనగా విక్రయించడం కోసం నేటి వరకు డిసిఎంఎస్, సివిల్ సప్లై అధికారులు కూడా కొనుగోలు కేంద్రాలపై శ్రద్ధ చూపకపోవడం పట్ల ధ్వజమెత్తారు. వాతావరణంలో మార్పు వచ్చి వర్షం పడుతుందనే భయంతో రైతు కల్లాల వైపు చూస్తుండగా ఖాళీ జాగా కనిపిసేనత ధాన్యం ఆరబోయగా ఏప్రిల్ నెల ఆరంభం నాటికి కూడా కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంపై ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థమవుతోందని, ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనకు సిద్ధమవుతాయని శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఇదిలా ఉండగా మొక్కజొన్న కూడా మండలంలో వేలాది ఎకరాల్లో సాగు చేశారని వారి పరిస్థితి కూడా దయనీయంగా ఉందని వాపోయారు.

## తల్లాడలో పట్టపగలు చోరీ ఐదున్నర తులాల బంగారం చోరి



తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త

తల్లాడ పట్టణంలోని గొల్లగూడెం వెళ్ళే రహదారిలో ఒక ఇంట్లో పట్టపగలే దొంగలు ఐదున్నర తులాల బంగారం, రూ. 30 వేల నగదు, 25 తులాల వెండి పట్టీలను దొంగలు ఇంట్లో తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డ సంఘటన సంచలనం కలిగించింది. తల్లాడ పోలీస్‌స్టేషన్‌కు కిలో మీటర్ దూరంలో షేక్ జమాల్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు బీరువా తాళం పగలగొట్టి నగదు, బంగారం, వెండి పట్టీలు చోరికి పాల్పడ్డారు. జమాల్ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తుండగా తల్లి రోజు వారి కూలీ పనిచేసుకుంటూ కాలం గడుపుతోంది. ఈ విషయం చుట్టు పక్కల వారికి తెలియడంతో ఒక్కసారే ఖంగు తిన్నారు. విషయం తెలిసిన వెంటనే తల్లాడ ఎస్సై బి. వెంకటేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త

విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 నుండి సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు.

## అన్నారుగూడెంలో ఇందిరమ్మ ఇళ్ళ కోసం దరఖాస్తుల స్వీకరణ

తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెంలో గ్రామపంచాయతీలో సర్పంచ్ గొల్ల ప్రభాకరరావు ఇల్లు లేని లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెలలో రెండో దఫా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరుచేస్తామని ప్రచారం చేస్తున్న నేపథ్యంలో సర్పంచ్ గ్రామపంచాయితీలోనే గ్రామసభ ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామంలో గ్రామసభ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, పి. రమేష్, సైదమ్మ, పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి పట్టు వస్త్రాలు అందజేత..



ఆలేరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ఆలేరు మున్సిపల్ పరిధిలోని పదో వార్డుకు చెందిన జంగిటి శ్రీధర్ మహాలక్ష్మి దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పదో వార్డు కౌన్సిలర్ మల్లెల సరిత, శ్రీకాంత్ హాజరై, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు దంపతులకు పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, మొదటి వార్డు కౌన్సిలర్ వానరాశి మరియమ్మ, మార్కు, జూకంటి సంపత్, రాజు, సిద్ధులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, పీఏసీఎస్ డైరెక్టర్ కట్ట గోమ్ముల సాగర్ రెడ్డి., శివ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



నెల్లికుదురు ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

వివిధ అనారోగ్య కారణాలవల్ల చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధి దారులకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల ను బుధవారం ఆలేరు గ్రామ సర్పంచ్ నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు చెక్కులు అందుకున్న వారిలో ఈర్ల వెంకటలక్ష్మి రూ" 28,000, వారణాసి వాసు రూ" 20000 మంద నరేష్ రూ" 16000 మహమ్మద్ ఆసియా రూ" 28000 ఉన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గన్న హరీష్ వార్డు సభ్యులు పోతరాజు నరేష్, షేక్ అక్బర్ గౌస్, ఎడెల్లి వెంకట మల్లు, నాయకులు మల్లేశం, నరసయ్య, ఉప్పలయ్య, యుగంధర్, సురేష్, శ్రీరామ్, సుధాకర్, లక్ష్మీనారాయణ ఉన్నారు

## దశదిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.

మహాముత్తారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం జీలపల్లి (లింగాపూర్) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అనుప వెంకటయ్య మాతృమూర్తి అనుప లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. బుధవారం నిర్వహించిన ఆమె దశదిన కర్మ (దినకర్మ) కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు జీలపల్లి సర్పంచ్ కొడిప రాజు ఆధ్వర్యంలో నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పంపిన 25 కిలోల బియ్యాన్ని మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జీలపల్లి ఉప సర్పంచ్ కుమ్మం రజిత రాజు, వార్డు మెంబర్లు ఇనుముల మధుకర్, చిదం రమేష్, మాజీ వార్డు మెంబర్లు తడండ్ల భాస్కర్, ఇనుముల గట్టక్క రాజయ్య, సీనియర్ నాయకులు కరివేద సుధాకర్, పున్నం లచ్చయ్య అలాగే యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిగినేని విశ్వనాథ్, నాయకులు రెడ్డి నారాయణ, మేడిపల్లి సంబరాజ్, గావిడి నరేష్, రహిమత్ తదితరులు పాల్గొని లక్ష్మి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# మునుగోడు వార్త

## మూల్యాంకన రేట్లు పెంచాలి

నడిగూడెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :

పదవ తరగతి పరీక్ష పేపర్ల మూల్యాంకన రేట్లు పెంచాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గత ఏడు సంవత్సరాలుగా మూల్యాంకన రేట్లు పెంచడం లేదని ఇంటర్మీడియట్ జవాబు పత్రాలు మూల్యాంకనం చేసే వారితో సమానంగా పదవ తరగతి మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు ఇవ్వాలని కోరుతున్నారు. మూల్యాంకనం ముగిసిన వెంటనే డబ్బులు ఇవ్వాలన్నారు. గతంలో అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు.

## ఏడు ఐకెపి సెంటర్లు మంజూరు.

రాజాపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

రాజాపేట మండలంలో ఏడు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరి అయినట్లు ఏపీఎం మురారి తెలిపారు. రఘునాథపురం, నమిల, దూది వెంకటాపురం, పారుపల్లి, జాల, బసంతాపురం, సింగారం, గ్రామాలు ఎంపికైనట్లు చెప్పారు.

## చల్లూరు లో హెల్త్ క్యాంప్

రాజాపేట ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం చల్లూరు గ్రామం లో హెల్త్ క్యాంప్ జరిగింది ఈ క్యాంపును గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాల నరసయ్య ప్రారంభించారు. బిపి,, షుగర్,క్యాన్సర్,టీబీ వారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సేఫ్ మదర్ హుడ్ కార్యక్రమంమును పురస్కరించుకొని గర్భిణీ స్త్రీలకు సురక్షిత మాతృత్వము, నవజాతశిశు సంరక్షణ గురించి . డాక్టర్ , మోసెస్ రాజ్, హెచ్. ఈ ఓ.భీకు నాయక్, అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొంత సుధాకర్ హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, కలకుంట్ల కవిత,పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూ జ

ఆలేరు, ఏప్రిల్ 8 ప్రభాత వార్త:



ఆలేరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించరూ . భక్తుల పాల్గొని ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మల్లెల సరితా శ్రీకాంత్ , యాట శివ కోమల్ల మోనిక హరీష్ , బోట్ల సంపత్, వట్టిపల్లి శ్రీనివాస్, పాము శివ, తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో రెండు సార్లు ఫోటోలు తీయాలనే నిబంధన ఎత్తివేయాలి

### తెవ్యకాసం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త :** ఉపాధి హామీ పనుల్లో కూలీలకు ఉదయం, సాయంత్రం రోజుకు రెండుసార్లు ఫోటో తీయాలనే నిబంధన ఎత్తివేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (తెవ్యకాసం) రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సంఘం సభ్యులతో కలిసి ఆయన బుధవారం పరిశీలించి, కూలీలతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కార్మికులకు ఉదయం పని ప్రారంభంలో, సాయంత్రం ముగిసిన తర్వాత రెండు సార్లు ఫోటోలు తీసే నిబంధన వల్ల కూలీలకు పని, సమయం భారం పెరుగుతుందన్నారు. సాంకేతిక కారణాల వల్ల ఫోటోలు అప్‌లోడ్ కాకపోతే ఆ రోజు కార్మికులు పని చేసినా వేతనాలు రాకుండా కార్మికులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తగా పని కార్డులకు దరఖాస్తు చేసిన వారికి జాబ్ కార్డులు ఇవ్వడంలో నిర్లక్ష్యం జరుగుతోందని విమర్శించారు. చట్టం ప్రకారం ప్రతి దరఖాస్తుదారునికి పని కల్పించాల్సి ఉన్నప్పటికీ అది అమలు కావడం లేదన్నారు. గత పది సంవత్సరాలుగా గడ్డపారలు, పారలు, తట్ట వంటి పనిముట్లు ఇవ్వక పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం గతంలో 90 నిధులు అందించగా, ఇప్పుడు కొత్త విధానంలో కేవలం 60 మాత్రమే ఇస్తామని, మిగతా 40 రాష్ట్రంపై భారం మోపుతున్నారని పేర్కొన్నారు. ఇది పేదల ఉపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని చెప్పారు. ఉపాధి కూలీలకు రోజు రూ.



800 ఇవ్వాలని వ్యవసాయంలో పని దినాలు తగ్గిపోవడంతో ప్రతి జాబు కార్డుకు రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి పాత పద్ధతిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలిగా ఊడుగు లీలావతి, ఉపాధ్యక్షుడిగా పాలకూర్ల అనంతయ్య, కార్యదర్శిగా జనపాల రేణుక, సహాయకార్యదర్శిగా ఆడెపు సునీత, కోశాధికారిగా గురిజ మమతతో పాటు మరో 11మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, సంఘం నాయకులు జనపాల అండాలు, ఆడెపు ఎల్లమ్మ, రాచమల్ల సంధ్య, జనపాల మల్లిక, సుంకరి మానస, జనగాం జంగమ్మ, అనంతుల శైలజ, కొండ మానస, ఐతరాజు గోపాల్, సాగర్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థికి సైకిల్ బహుకరణ

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 202425 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థి వలిగొండ హర్షవర్ధన్ గతేడాది పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ ర్యాంకు సాధించాడు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు గుమ్మి చిన్న బక్కారెడ్డి, గుమ్మి జంగమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు గుమ్మి నర్సిరెడ్డి, గుమ్మి రంగారెడ్డి బుధవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్, ప్రధానోపాధ్యాయుడు గరిషె అంజయ్యలతో కలిసి విద్యార్థికి సైకిల్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గ్రామంలోని పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఇలాంటి ప్రోత్సాహాలు అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. అలాగే సర్పంచ్, ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినప్పుడు వారిని గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువులో రాణించేందుకు ఇలాంటి ప్రోత్సాహాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు బండ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు వి.కృష్ణ, బొడిగె నమఃశివాయ, సరిత, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ధాన్యపు గింజలు కొనుగోలు చేస్తాం

### నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి



**కట్టంగూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త,** రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆదేశాల మేరకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ తో కలిసి మండలంలోని బోలెపల్లి, మల్లారం, కలిమెర, మునుకుంట్ల, ఈదులూర్, పందనపల్లి, నారగూడెం, పరడ గ్రామాల్లో ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యవర్తులను నమ్మి మోస పోవద్దని సూచిం చారు. కనీస మద్దతు ధరకు నేరుగా కొనుగోలు జరుగుతుం దని, రైతులు ప్రభుత్వ కేంద్రాలనే వినియోగించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఏ.పుష్పలత, ఎంపీడీఓ పెరుమాళ్ళ జ్ఞానప్రకాశ్ రావు, వ్యవసాయ అధికారి గిరిప్రసాద్, పీఏసీఎస్ సీఈఓ బండ మల్లారెడ్డి, ఏపీఎం రాములు, ఆయా గ్రామాల సర్పంచ్ లు తోటకూరి జలజ యాదయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కొలిపాక సురేందర్ గౌడ్, గుల్లి నరేష్, మాద సైదులు గౌడ్, కట్టంగూర్ ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఐతగోని ఝాన్సీ నరసింహగౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది యాదగిరి, గద్దపాటి దానే, మిట్టపల్లి శివశంకర్, ఎడ్ల పెద్ద రాములు, నూకల శ్రీధర్ రెడ్డి, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, పిన్నపురెడ్డి మధు రెడ్డి, కత్తుల శంకర్, అయితగోని నర్సింహ్మా, ఎర్ర వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 07**

మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన కుకుట్ల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆయన దశదినకర్మ సందర్భంగా స్థానిక సర్పంచ్ నేతకాని కృష్ణయ్య రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తమ సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం గా ఉండాలని కోరుకున్నారు. నివాళులర్పించిన వారిలో జిల్లా నాయకులు శశిధర్ రెడ్డి, వార్డు సభ్యులు కూకుట్ల గణేష్, గుంటి నరసింహ, కుకుట్ల శ్రీకాంత్, గౌరీదేవి రాజు, ఒంపు హరిబాబు, వనం సతీష్, కట్ట సాయి తదితరులు ఉన్నారు.






# రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుంది

### ఐకెపి సెంటర్ ను సద్వినియోగపరుచుకోవాలి



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 07** రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని పండించిన ప్రతి ధాన్యపు గింజలు రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తుందని చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయితే రాజు యాదయ్య అన్నారు. బుధవారం మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలో ఐకెపి సెంటర్‌ను మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతులకు ఉపయోగపడే విధంగా ఐకెపి సెంటర్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఆంజనేయులు, మెడబోయిన ఐలయ్య, సట్టు సత్తయ్య, గడ్డం పశుపతి, గద్దగుట్టు యాదగిరి, తండా సైదులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చెరుకు నాగరాజు, బైరెడ్డి అంజి రెడ్డి, బొడ్డుపల్లి యాదయ్య, మేడమైన అంజయ్య, ఒరుగంటి పెద్ద సైదులు, దాసరి సైదులు, కనకటి సత్తయ్య, పోరెడ్డి అంజిరెడ్డి, బైరెడ్డి నరసింహారెడ్డి, బైరెడ్డి వెంకట్ రెడ్డి, గంధ మల్ల రాజేష్ గారు, గట్టిగుండ్ల శివ, మహిళలు తదితరులు హాజరయ్యారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 07**

పేదల ఆరోగ్య పరిరక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించినటువంటి నకిరేకల్ నియోజకవర్గ లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతులమీదుగా నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా మందిరంలో అందించనున్నట్లు నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలానికి చెందిన లబ్ధిదారులను ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తీసుకొని సకాలంలో కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

# మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం



**కట్టంగూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త,** మండలంలోని పరడ గ్రామానికి చెందిన వరికుప్పల నర్సమ్మ అనారోగ్యంతో మరణించగా ఇమె మృతదేహానికి పరడ సర్పంచ్ కొలిపాక సురేందర్ గౌడ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ వెంకన్న గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక శబ్దం కలిగించే 72 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం

### సైలెన్సర్లు మార్పిడి చేసి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా వినియోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఏప్రిల్ 8** బుధవారం నల్లగొండ పట్టణంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనల అమలు మరియు శబ్ద కాలుష్య, వాయు కాలుష్యం నియంత్రణలో భాగంగా పర్యావరణ రక్షణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ, ద్విచక్ర వాహనదారులు మాడిఫైడ్ సైలెన్సర్లు ఉపయోగించి అధిక శబ్దాలతో సౌండ్ పొల్యూషన్ సృష్టిస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో సుమారు 72 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటిని తొలగించి, నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ కూడలి వద్ద అడిషనల్ ఎస్పి రమేష్ ఆధ్వర్యంలో రోడ్ రోలర్ ద్వారా ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు కంపెనీ ద్వారా అందించిన ఒరిజినల్ సైలెన్సర్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. సైలెన్సర్లలో అనుమతి లేకుండా మార్పులు చేసి అధిక శబ్దం కలిగించే విధంగా ఉపయోగిస్తే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే తిరిగి మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగించినట్లయితే, అట్టి వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేసి, వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను వినియోగించే వారిపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటూ, ఇలాంటి ప్రత్యేక డ్రైవ్స్‌ను కొనసాగిస్తారని తెలిపారు. జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణం మరియు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే ఎవరైనా అధిక శబ్దం కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్నట్లు గమనించినట్లయితే, సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవ రావు, ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య, 1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, 2 టౌన్ ఎస్. ఐ సైదులు, రూరల్ ఎస్.ఐ సైదా బాబు, కనగల్ ఎస్. ఐ రాజీవ్ రెడ్డి, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాన్యం చల్కలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన మంత్రి

### రూ. కోటి 91 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం
### ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం
### ఆర్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ టౌన్ ఏప్రిల్ 08, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో కోటి 91 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడాన్ని దృష్టిలో ఉంచుకొని మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ నిధులతో పాటు, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, డాక్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాన్యం చెల్క యు పిహెచ్ సి కి నూతన భవనాన్ని నిర్మించడమే కాకుండా, అవసరమైన మెడికల్ సామాగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా అవసరమైతే ఎక్కువ ఎక్విప్మెంట్ సమకూరుస్తామని అన్నారు. చుట్టుపక్కల ప్రజలు ,పెద్దవారు గర్భిణీ స్త్రీలకు, మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనువుగా ఉంటుందని ఇక్కడే అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తామని, పరీక్షలతో పాటు, అవసరమైతే ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రిఫర్ చేసే విధంగా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. కార్పొరేటర్లు వివిధ రకాల జబ్బులతో బాధపడే ప్రజలను గుర్తించి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని చెప్పారు. నల్గొండ కార్పొరేషన్ అయినందున సిసి రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, మంచి వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్, ఎల్వీ ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో మూడెకరాల స్థలంలో కంటి ఆసుపత్రిని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనుకోకుండా. పట్టణ పిహెచ్సి లో మందులు అందుబాటులో లేకుంటే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక ప్రయివేట్ మెడికల్ షాపును గుర్తించి అవసరమైన అత్యవసర మందులు అందజేసే విధంగా అనుసంధానం చేయడం జరిగిందని, డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మందులు ఇవ్వడం జరుగుతుందని, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. అవసరమైతే మాన్యం చెల్కపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అక్షయ ఫౌండేషన్ సహకారంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఆహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు, ఆశ వర్కర్లు బాగా పనిచేయాలని, పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. మాన్యం చెల్క చౌరస్తా సుందరీకరణతో పాటు, విస్తరించి తీర్చి దిద్దడం జరుగుతున్నదని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మాన్యం చెల్క తో పాటు, చుట్టుపక్కల వార్డుల ప్రజలకు పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సొంతంగా 50 లక్షల రూపాయలను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇవ్వడం పట్ల ఆమె మంత్రిని అభినందించారు. అన్ని సౌకర్యాలతో ఏర్పాటుచేసిన మాన్యం చెల్కపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొన్ని రకాల పరీక్షలను సైతం ఇక్కడే చేసుకోవచ్చని, డాక్టర్లు పేద ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. విద్యతోపాటు, పేద ప్రజలకు వైద్యం అందించేందుకు మంత్రి చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆస్పత్రికి అవసరమైతే అదనపు సౌకర్యాలు, మెడికల్ ఎక్విప్మెంట్ కు సహకారం అందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. చుట్టుపక్కల ప్రజలు మెరుగైన వైద్యాన్ని ఈ ఆస్పత్రి ద్వారా పొందవచ్చని, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది ఆవిధంగా పని చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య ఉత్సవాల్లో మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇక్కడ వివిధ రకాల టెస్టులను చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్పీవీ వ్యాక్సిన్ ను అందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ నరసింహారావు నేత, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, యుపి హెచ్ సి డాక్టర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

### : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రబీ ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతును కొనుగోలుదారులు లేదా మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి నల్గొండ జిల్లా ,నల్గొండ, కనగల్ మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేకాక ఇదివరకే ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ముందుగా నల్గొండ మండలం జి. చెన్నారం గ్రామం శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం కనగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తనిఖీ చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. లారీల సమస్య ఉన్నట్లు నిర్వాహకులు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే కాంట్రాక్టర్ తో మాట్లాడి కనగల్ మండల కేంద్రంలో అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలని, ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేసిన ధాన్యం ఆగడానికి వీలులేదని, కనగల్ లో 6, జి ఎడవల్లిల్లో 8 లారీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎండాకాలమైనందున ధాన్యం తేమ శాతం లో ఎలాంటి ఇబ్బంది లేదని, అలాగే తాలు, తరుగు సమస్య కూడా లేనందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని, అవసరమైతే రాత్రి సమయంలో లైట్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి పంపించాలన్నారు. హమాలీల సమస్య లేకుండా చూసుకోవాలని చెప్పారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ రెవెన్యూ అధికారులందరూ ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తున్నారని, ట్రాన్స్పోర్ట్ హమాలీలు, ఇతర సదుపాయాల సౌకర్యాల సమస్య లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని మంత్రి వెల్లడించారు. ధాన్యం కొనుగోలు విషయమై రైతులు ఎక్కడ ధర్నాలు చేయాల్సిన అవసరం లేదని, గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలుకు రైతులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. ధాన్యం కొనుహులుకై జిల్లాలో ఐకెపి , పిఎసిఎస్ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, నల్గొండ ,మిర్యాలగూడ ప్రాంతంలో అత్యధికంగా ధాన్యం వచ్చే ప్రాంతాలలో వీటిని ప్రారంభించినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైస్ మిల్లర్లు సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, పౌరసరఫరాల మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి రాత్రి సమయంలో కూడా ధాన్యం కొనుగోలు చేసి త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని పునరుద్ఘాటించారు. ఇందుకుగాను కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులకు ముందే టాగింగ్ చేయడం జరిగిందని, ప్రతి రోజు ధాన్యం కొనుగోలను పర్యవేక్షించడం జరుగుతున్నదని తెలిపారు. తమది రైతు ప్రభుత్వమని, రైతు పండించిన సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని, దొడ్డు ధాన్యం రేటు కూడా పెంచామని తెలిపారు. ఐకెపి మహిళా సంఘాలకు ధాన్యం నిల్వ ఉంచేందుకు 30 వేల మెట్రిక్ టన్నుల సామర్థం కలిగిన గోదాముల ను నిర్మిస్తామని అన్నారు .జిల్లాలో ఏఎమ్ఆర్పి కాల్వల ద్వారా ధాన్యం అత్యధికంగా పండించడం జరుగుతున్నదని ,ఎస్ఎల్బీసీ పూర్తి అయితే ఇంకా ఎక్కువ ధాన్యం వస్తుందన్నారు. 450 కోట్ల రూపాయలతో ఎంఆర్పి కాలువల లైనింగును చేపట్టడం జరిగిందని, పూర్తిస్థాయిలో కాలువలకు నీరు వస్తే కనగల్ చెరువును నింపుతామని, అధికారులు, మిల్లర్లు రైతులకు సహకరించాలని, ఏ ఒక్క రైతును ఇబ్బంది పెట్టవద్దని, వారం రోజులపాటు రాత్రి, పగలు అందరూ కష్టపడి పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని అన్నారు .జిల్లా కలెక్టర్ ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్, టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. అనంతరం మంత్రి కనగల్ మండలం జి.ఎడవల్లి, కురంపల్లి లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, జిల్లా సహకార అధికారి పత్యానాయక్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, మండలాల ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.



# ప్రమాదకరంగా ఉన్న కరెంట్ వైర్లను సరిచేయాలి

### బొల్లు యాదగిరి జిల్లా కమిటీ సభ్యులు

**మోత్కూర్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంట్ వైర్లను వెంటనే సరిచేయ్యాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి కోరారు. బుధవారం సిపిఎం పార్టీ పిలుపు మేరకు సమస్యలపై పోరుబాటలో భాగంగా రాగిభావి గ్రామంలో సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దత్తప్పగూడెం నుండి రాగిభావికి వెళ్లే దారికి పక్కన మరియు రాగిబావి నుండి ముషీపట్ల గ్రామానికి వెళ్లే దారికి పక్కన మనుషులకు తాకే విధంగా ప్రమాధకరంగా ఉన్న కరెంట్ వైర్లను వెంటనే సరిచేయ్యాలని లేకుంటే జరిగే ప్రమాధాలకు సంబందించిన అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. గ్రామంలో గ్రామ పంచాయితీ భవనం నిర్మాణం చెయ్యాలని, అన్ని వార్డులలో మురికి కాల్వలు, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి నిధులను



ప్రభుత్వం వివక్షత చూపించకుండా మంజూరు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, ఎన్నం వెంకట్ రెడ్డి, మెండు శేఖర్ రెడ్డి, పిట్టల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**బీబీనగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

:బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని అన్నం పట్ల గ్రామంలో వారం గ్రామ శాఖ ఎన్నికల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. గ్రామ శాఖ ఎన్నికలు రైతుబంధు మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి నాయకులు పర్వతం కృష్ణ, కందాడి బాల్ రెడ్డి, పర్వతం పెద్ద శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా కసగోని ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు నీరుడి జగన్, ప్రధాన కార్యదర్శిగా కందాడి రాజిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు పర్వతం రాజు, సంయుక్త కార్యదర్శిగా ఏర్పుల



రాములు, కోశాధికారి గా బోయపల్లి నర్సి రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఏర్పుల చంద్రయ్య, తిర్మని శివ, నీరుడి మహేష్, చాట్ల నగేష్, చింతల గౌరయ్య, బొక్క సత్తిరెడ్డి నీరుడి మహేందర్, రావుల కిరణ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కందాడి ధర్మారెడ్డి, కసగొని కృష్ణ, ఏర్పుల శ్రీశైలం, కందాడి పోషిరెడ్డి, కందడి జయ రెడ్డి, బొక్క శ్రీను రెడ్డి, బొక్క సత్తిరెడ్డి, మట్ట మల్లేష్, పర్వతం పర్వతాలు, వెంకటేష్, వలపు సాయిలు, కసగోని ఎల్ల గౌడ్, బాలకిషన్, భాస్కర్, పర్వతం శేఖర్, కసగోని ప్రసాద్, పర్వతం శివ, పర్వతం హరి, నీరుడు సురేష్, నీరుడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తాం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:జిల్లాలో గర్భానికి ముందూ, గర్భధారణ సమయంలో నిర్వహించే నిర్ధారణ విధానాల చట్టం అమలుపై జిల్లా స్థాయిలో కీలక సమీక్ష జరిగింది. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సలహా కమిటీ సమావేశంలో చట్ట అమలు, ఆరోగ్య సంస్థల పనితీరు, సేవల నాణ్యతపై విస్తృతంగా చర్చించారు. జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి డా. ఎం. మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాలో పనిచేస్తున్న అల్ట్రాసౌండ్ కేంద్రాలు, జన్యు పరీక్ష కేంద్రాల నమోదు, పునరుద్ధరణ, వార్షిక తనిఖీ నివేదికలు ,పెండింగ్ అంశాలపై సమగ్రంగా సమీక్షి ంచారు. చట్ట నిబంధనల అమలులో ఎలాంటి అలసత్వం సహించబోదని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా గర్భంలోని శిశువు లింగ నిర్ధారణ పూర్తిగా నిషేధితమని, ఈ నిబంధనను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. నమోదు పొందిన కేంద్రాలు చట్టాన్ని కచ్చితంగా పాటించాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సంబంధిత కార్యక్రమాధికారులు, వైద్య నిపుణులు, మహిళా వైద్యులు, పిల్లల వైద్యులు, ఉప జిల్లా వైద్య అధికారులు, ప్రజా సంబంధాల అధికారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలో లింగ అసమానతలను తగ్గించేందుకు ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం అత్యవసరమని సమావేశంలో అభిప్రాయపడ్డారు. తాజా నిర్ణయాలతో జిల్లాలో చట్ట ఉల్లంఘనలకు అడ్డుకట్ట పడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# దళారుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

### బీజేపీ నేతల డిమాండ్

**గుండాల ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. వరి కోతలు పూర్తి చేసి ధాన్యాన్ని సిద్ధం చేసుకున్న రైతులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత్యంతరం లేక మోత్కూరు, తిరుమలగిరి ప్రాంతాల్లో తక్కువ ధరలకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు ఆలస్యమవ్వడం వల్ల దళారులు, రైస్ మిల్లర్లు, వెయ్‌బ్రిడ్జ్ నిర్వాహకులు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు సరైన ధర దక్కక రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖలు జోక్యం చేసుకుని రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి తూకాలు మొదలుపెట్టి, రైతులకు మద్దతు ధర అందేలా చూడాలని కోరారు. రైతు రెక్కల కష్టం దళారుల పాలు కాకూడదని, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు చేపట్టాలని పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు వేంపటి సురేష్, మోకు దయాకర్, నాయకులు తోటకూరి శ్రీకాంత్, గొల్లపల్లి సురేష్, ఎర్రగొళ్ల నర్సింహా, ప్రభాస్ రాజు, గంగాపురం రమేష్, ఆవుల సాయితేజతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు



## భువనగిరి వార్త

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన



**అడ్డగూడూరు, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధన అందుతుందని ఎంఈవో సబిత అన్నారు. బుధవారం మండలంలోని డి. రేపాక గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫామ్‌లు వంటి పథకాల ప్రయోజనాలను తల్లిదండ్రులకు ఎంఈవో తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచాలని ఆమె సూచించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో "బడిబాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గాలికుంటు వ్యాధిపై అప్రమత్తం కావాలి



**గుండాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

మండలం కేంద్రంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థిక స్థితికి కీలకమని, గాలికుంటు వంటి వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 195 పశువులకు టీకాలు వేయడం జరిగింది. పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాకుబ్, వీఏ రాజు, గోపాలమిత్రలు గోవింద్, కృష్ణ, శ్రీను, నరేష్, శేఖర్ , స్థానిక రైతులు పాల్గొన్నారు

## ఉప్పల్ పాడులో జనసంచారంలో తిరుగుతున్న ఎలుగుబంటి.

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 8 ప్రభాతవార్త.**

ఆత్మకూరు ఎం మండలంలో ఉప్పల్ పహాడ్ గ్రామంలో జన సంచారంలో రైతులు బెదిరించడంతో పొలాల్లోకి తోటల్లోకి పరిగెత్తుకుంటూ వెళ్లిపోయిందని రైతులు తెలిపారు. బుధవారం నాడు గ్రామంలో విచ్చలవిడిగా ఎలుగుబంటి తిరగడంతో ఇంటి వద్ద పిల్లలు ముసలి వాళ్లు ఉండడంతో వారు మొర పెట్టుకోవడంతో కట్టెలతోటి ఇంటి దగ్గర ఉన్న రైతులకు తెల్పడంతో పొలాల్లోకి వెళ్లిపోవడం జరిగింది ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు ఎలుగుబంటిని పట్టుకొని హాని జరగకుండా తగు జాగ్రత్త చూసుకోవాలని గ్రామస్తులు కోరారు .

## నాణ్యమైన ధాన్యాన్ని తరలించండి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 8. ప్రభాతవార్త:**

రైతులు మధ్య దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అందించేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలని తహశీ ల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని తుంగపాడు గ్రామంలో స్థానిక పాక్స్ ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం కొనుగోలు కొరకు ఏర్పాటుచేసిన దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బెడదూరి వెంకటరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17!! తేమ కలిగి తాలు ఇతర వ్యర్థాలు లేని ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి నిర్వాహకులకు సహకరించి ధాన్యాన్ని విక్రయించాలని, అదేవిధంగా నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకమైన



కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ సీఈవో తాళ్ల వెంకటరెడ్డి, ఎం.ఆర్.ఐ ఠాకూర్ రామకృష్ణ, లావుడి తండా సర్పంచ్ శ్రీహరి,మాజీ చైర్మన్ ఆది రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహ, నాయకులు కంచుగంట్ల లింగయ్య యాదవ్, మచ్చ వెంకన్న, మట్టయ్య, మధు, అనంత రెడ్డి, మన్మథ రెడ్డి, సైదులు ఏఈఓ షఫీ తదితరులున్నారు

## దళితులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 8. ప్రభాతవార్త:.**

తెలంగాణ ప్రభుత్వం దళితుల సంక్షేమము, అభివృద్ధి కొరకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్) జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు అన్నారు. బుధవారం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు దళితుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ )కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు అమలుతో పాటు నిరుద్యోగ దళిత యువతకు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు పూర్తి రాయితీతో కూడిన రుణాలను అందించాలన్నారు. నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి కల్పన అవకాశాలను మెరుగుపరచడంతో పాటు వారి జీవనోపాదులను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూక పంగు



కాశయ్య మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జి చీమలపాటి వెంకటయ్య, సంఘం జిల్లా నాయకులు పరంగి రంజిత్, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు మధు, వెంకన్న, నాగరాజు,క్రాంతి తదితరులున్నారు

## అంగన్ వాడి కేంద్రాల సేవలను విస్తృతపరచాలి



**మిర్యాలగూడ. ఏప్రిల్ 8, ప్రభాతవార్త:.**

సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్ వాడీ కేంద్రాల సేవలను లబ్ధిదారులకు మెరుగైన, నాణ్యమైన, పారదర్శకమైన సేవలందించేందుకు విస్తృతపరచాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్ ) అన్నారు. బుధవారం మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ రేఖల మమత ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరిధిలోని 194 మంది అంగన్ వాడీ టీచర్లకు ఎన్ హెచ్ టి ఎస్, పోషణ ట్రాకర్ యాప్ లను పొందుపర్చేందుకు సెల్ ఫోన్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పేదలకు అందజేసేందుకు, మాతా శిశు మరణాలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా నూతన సాంకేతికతో అంగన్ వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకందిస్తున్న సేవలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సంబంధించిన ప్రతి డాటా ను ఈ యాప్ లో పొందుపరచాలన్నారు. అనంతరం 251 అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు రాధిక, నాగమణి, నజీమా బేగం మహమ్మద్, వాణి,హేమాదేవి,పద్మ, నిహారికలతో పాటు అంగన్ వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఆర్టిజన్ , పీస్ రేట్‌కార్మికుల నిరవధిక సమ్మె

**మిర్యాలగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ కార్యాలయ పరిధిలో పని చేస్తున్న ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ మేరకు బుధవారం డివిజన్ ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ పిలుపుమేరకు విధులు బహిష్కరించిన సిబ్బంది విద్యుత్తు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కార్యదర్శి నర్సింగ్ రాము, అధ్యక్షులు ఆదిరెడ్డిలు మాట్లాడుతూ సిబ్బంది విద్యార్హతలను బట్టి విద్యుత్ శాఖలోకి కన్వర్షన్ చేయాలని, ఏపిఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్ గా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బైరం అశోక్, వల్లంపట్ల మధు , గాలిబ్, లలిత, సరిత లు పాల్గొనగా సమ్మెకు 1104 కార్యదర్శి నరేందర్ రెడ్డి, అధ్యక్షులు షఫీ ఖాన్, 327 కార్యదర్శి రాజేశ్వరరావు, అధ్యక్షులు ఆంజనేయులు, టీ ఆర్ వీ కే ఎస్ కార్యదర్శి సైదులు, ఓసీ సంఘం అధ్యక్షులు చిరంజీవి, ఎండి రిజ్వాన్, వెంకటరత్నంలతో పాటు సీపీఎం సీఐటీయూ నాయకులు మల్లేష్, రవినాయక్, వెంకటేశ్వర్లు, పరశురాములు తమ మద్దతు ప్రకటించారు.

## ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**బీబీనగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో గర్భిణులకు, బాలింతల, చిన్నారుల పోషకాహార లోపాల్ని నివారించేందుకు ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకం ఆరోగ్య లక్ష్మి ్ర భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి హోజ అన్నారు. మండల కేంద్రంలోని ఐదు ఆరు అంగన్వాడి కేంద్రాలతో పాటు మండలంలోని ఆమెని గుండ్ల తండ అంగన్వాడి కేంద్రాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న పోషకాహార నిలువలను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని అన్నారు. అనంతరం ప్రీ స్కూల్ విద్యా కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో, రాముని గుండ్ల తండా సర్పంచ్ తో ముచ్చటించారు. నిర్మాణంలో ఉన్న చిల్డ్రన్స్ హోమ్, సఖి సెంట్రల్ భవనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, సిడిపిఓ శైలజ, సూపర్వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు




## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం గుండు నరేందర్ గౌడ్**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని శ్రీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గుండు నరేందర్ గౌడ్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం మార్కెట్ యార్డులో పిఏసిఎస్ తడకమళ్ళ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏ ఆర్ కృష్ణ, మార్కెట్ కార్యదర్శి వెంకన్న, సహాయ కార్యదర్శి బాల్ శెట్టి మధుబాబు గౌడ్ ల తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. మధ్య దళారుల ద్వారా నష్టపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చినగాని సైదులు, సీఈఓ నరసయ్య, ఏఈఓ గోపి, పి పి సి ఇన్చార్జులు ఎస్.కె రోహిత్, పిఏసిఎస్ సిబ్బంది సిహెచ్ మల్సూర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో అందరికి న్యాయం

**మాడుగులపల్లి, ఏప్రిల్ 08ప్రభాతవార్త**



కాంగ్రెస్ పాలనలోనే నిజమైన పేదలకు, అర్హులకు సంక్షేమ ఫలాలు అందుతాయని, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అర్హులైన లబ్ధిదారులు , ఇండ్ల వెంకటయ్యకు 1,24,000 రూపాయల చెక్కు, కట్టా వెంకట్ రెడ్డికి 60,000 రూపాయల చెక్కు, తగుల్ల శిరీషకు 32,000 రూపాయల చెక్కును,మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లో,మాజీ జెడ్పిటీసీ పుల్లెం ల సైదులు, గ్రామ సర్పంచ్ ఆరూరి నరేష్ లతో కలసి,చెక్కులను అందచేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, పార్టీలకు అతీతంగా, నిజమైన పేదలకు, అర్హులందరికీ,సంక్షేమ ఫలాలు అందేలా చూస్తుందని అన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెం ల నర్సింహ, కట్టా సిద్దార్థ రెడ్డి, వార్డు సభ్యులు జానకి రామ్, సుదీర్, గణేష్ రెడ్డి, యాదగిరి, చలరాజ్ తదితరులున్నారు.

## జానారెడ్డి కుటుంబంపై విమర్శలు తగవు

**టీపీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య**

**మాడుగులపల్లి,ఏప్రిల్ 08ప్రభాతవార్త**



కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, కుందూరు జానారెడ్డి పై, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భగత్ చేసిన వ్యాఖ్యలు సరికాదని, అవగాహన రాహిత్యంతో ఆరోపణలు చేయడం మానుకోవాలని,లేని పక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారని టీపీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య పత్రిక సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమం లో, నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకటి సత్యం, ధర్మపురం సర్పంచ్ దశరద, కాంగ్రెస్ నాయకులు, చింత రెడ్డి సైదిరెడ్డి రెడ్డి, భాస్కర్ రెడ్డి, కొండేటి శంకర్, వెంకన్న, వెంకటేశ్వర్లుతదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**:గరిడేపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సర్పంచి మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో పీఏసీఎస్ సర్వారం ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె తహసిల్దార్ స్రవంతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని న్యాయమైన మద్దతు ధరలు పొందాలని సూచించారు. గ్రేడ్ ఏ ధాన్యానికి క్వింటాల్‌కు 2,389 రూపాయలు , సాధారణ ధాన్యానికి 2,369 రూపాయల ధరలు నిర్ణయించబడినట్లు తెలిపారు. మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకురావడం ద్వారా రైతులు ప్రయోజన పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండింగ్ శ్రీనివాస్ గౌడ్, పీఏసీ చైర్మన్ డి. నారాయణస్వామి, సీఈఓ గోపి, ఆర్ఐ ప్రవీణ్ ,ఏఈఓ త్రివేణి, వైస్ సర్పంచ్ సంజీవ్, వుల్లెందుల సతీష్, ఎడవల్లి వెంకటేశ్వర్లు, రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకట్ రెడ్డి జన్మదిన సంబరాలు

**నేరేడుచర్ల ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం నేరేడుచర్లలో ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో, పాత రామాలయంలో, ఎస్ ఆర్ కె అపార్ట్మెంట్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు, బాణాసంచా కాల్చారు, పలువురు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ నుంచి చిట్యాల మార్కెట్ పరిధిలోకి 11 గ్రామాలు విలీనం

**జీవో22తో ఎన్నో ఏళ్ల కల సాకారం**

**భుత్వ విప్, ఎమ్మెల్యే వేముల ప్రత్యేక చొరవ.**

**ఎం, మంత్రులు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాటం వెంకటేశం**



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త :** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో కొనసాగుతున్న చిట్యాల మండలానికి చెందిన 11 గ్రామాలను చిట్యాల వ్యవసాయ మార్కెట్ పరిధిలోకి విలీనం చేస్తూ ప్రభుత్వం జీవో22 జారీ చేయడం పట్ల సర్పంచుల ఫోరం చిట్యాల మండల అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మండలంలోని గుండ్రాం పల్లి, సుంకెనపల్లి, ఏపూర్, పేరేపల్లి, వెలిమినేడు, పిట్టంపల్లి, ఆరెగూడెం, బొంగోనిచెర్వు, చిన్నకాపర్తి, పెద్దకాపర్తి, బోయగుబ్బ గ్రామాలు కొన్నేళ్లుగా పరిపాలన పరంగా చిట్యాల మండలానికి చెందినవే అయినప్పటికీ, ఇంతకాలం చౌటుప్పల్ మార్కెట్ పరిధిలో ఉండడంతో రైతులు వాణిజ్య, పరిపాలన సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఇప్పుడు ఈ గ్రామాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక చొరవ తీసుకుని చిట్యాల వ్యవసాయ మార్కెట్ పరిధిలోకి తీసుకు రావడంతో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం లభించిందని, దీర్ఘకాలికంగా ఎదురుచూస్తున్న రైతుల కల సాకారమైందని పేర్కొన్నారు. అందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశంలకు చిట్యాల సర్పంచ్ ఫోరం తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా రైతులకు మార్కెట్ సౌకర్యాలు స్థానికంగా అందుబాటులోకి రావడంతో వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం సులభతరం కావడంతో పాటు, వ్యవసాయ అభివృద్ధికి దోహదం చేస్తుందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లాలో మినీ రవీంద్ర భారతి నిర్మించాలి

**ప్రజానాట్యమండలి ఎనిమిదవ మహాసభలు**

**నూతన కార్యవర్గాల ఎన్నిక**




**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 07** ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8వ మహాసభలు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగినవి. ప్రజా నాట్యమండలి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా నాంపల్లి చంద్రమోళి, కుమ్మరి శంకర్ ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నిక కావడం జరిగింది. మరో 32 మంది జిల్లా కమిటీ సభ్యుల్ని ఎన్నుకోవడం జరిగింది.13 మందితో జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులని ఎన్నుకున్నారు. ఆమనగంటి ఐలయ్య, మాద సైదులు, చింతల విజయ, పల్ల ప్రసాద్, పుట్టల సైదులు, చిలుకూరి బిక్షం,వల్లూరి శ్రీశైలం, మేడి అంజమ్మ, కమలాపురం సుమలత, 13 మందితో జిల్లా కార్యదర్శివర్గం ఎన్నుకోవడం జరిగింది... ఈ ..మహాసభల్లో కళాకారులపై పలు తీర్మా నాలు చేశారు. ముఖ్యంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో మినీ రవీంద్ర భారతి ఏర్పాటు చేయాలని, జానపద వృత్తి కళాకారులకి పెన్షన్లు బస్సు పాసులు,రైలు పాసులు, కళాకారులు అందరికీ అన్ని ప్రభుత్వ పథకాలు వర్తింపచేసి సంస్కృతిక సారధి కళాకారుల్లాగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి కళాకారులను గుర్తించి ప్రభుత్వమే అన్ని శాఖల్లో సామాజిక అంశాలపై, ఆరోగ్యంపై,చదువుపై ఇతర అన్ని పథకాలపై ప్రచారం కోసం వేతనాలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తీర్మానించారు. కర్తవ్యాలు,కొత్త ప్రాంతాలకు, కొత్త తరాలకు విస్తరించాలని మండల కమిటీ నిర్మాణం పరిస్థితి చేయాలని మండల కేంద్రాల బలోపేతం చేయాలని గ్రామ కమిటీల నిర్మాణం చేయాలని కొత్త కార్యకర్తలను గుర్తించి తయారుచేసి శిక్షణ ఇవ్వాలని ప్రజా ఉద్యమాలలో మమేకం కావాలని కళాకారులు, కళారూపాలని, తప్పించుకోవాలని వృత్తి జానపద కళాకారులు కళారూపాల అభివృద్ధి చేసుకోవాలని ..ఈ సందర్భంగా కర్తవ్యాలు చెప్పడం జరిగింది ..జిల్లా కమిటీ సభ్యులుగా పోలేని నగేష్,దండు శంకర్, జిట్ట స్వామి,పందిరి దేవదానం, చిట్టిపాక విజయంధర్,పొలె రమణ మొగిలి మాధవి అరుణ జ్యోతి గోగు అంజయ్య మరో 10 మందితో మొత్తం 32 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# జనాభా లెక్కలు 2027 ఎమ్మార్వో ఎంపీడీవోతో సమీక్ష సమావేశం

**రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 8**రాయపర్తి తహసిల్దార్ కార్యాలయమును జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి విజయలక్ష్మి సందర్శించి, జనాభా లెక్కల సర్వే 2027 గురించి తహసిల్దార్ గారి కార్యాలయంలో మండల తహసిల్దార్ శ్రీ ఎం శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కిషన్ నాయక్ మరియు మండల విద్యాధికారి శ్రీ శ్రీనివాస్, ఎంపీఎస్ఓ శ్రీ కళ్యాణ్, మండల సర్వేయర్ శ్రీ వీరస్వామి, గిర్ధవార్లు శ్రీ చంద్రమోహన్, శ్రీమతి సంధ్యారాణి తో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.




# వైభవంగా గణపతి హోమములు, అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెరువు ఏప్రియల్ 8 ప్రభాతవర్త:**

స్థానిక అరకల గణపతి ఆలయములో శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామివారి ఆలయములో సువర్ణాకాలనీలో గల శ్రీ విఘ్నేశ్వరస్వామి ఆలయములో బుధవారం సంధర్భముగా శ్రీగణపతి స్వామివారికి హోమములు, అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు, విశేష ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో వెంకట్లి లచ్చయ్య, నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక రాధాక్రిష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, సాయిమహేశ్ శర్మ, భానుకిరణ్శర్మ, కూనైడ్డి కొండారెడ్డి, లంకెల నరసింహారెడ్డి అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజంకు కృషి చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :**



టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం హుజూర్ నగర్ సిపిఎం పార్టీ కార్యా లయంలో ఛాతి ఎక్సరే శిబి రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ పాల్గొని మాట్లాడు తూ 2030 నాటికి భారత దేశాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడమే టీబీ ముక్త్ భారత్ లక్ష్యమని తెలి పారు. ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు ఉండి, బరువు కోల్పో వడం, తేమడలో రక్త జీరలు, రాత్రి వేళల్లో జ్వరం వస్తున్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని కోరారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహిం చి మందులు అందిస్తారని తెలిపా రు. ఈరోజుఎక్సరే శిబిరంలో 80 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 5,6 వ వార్డు ల కౌన్సిలర్లు యరగాని సుష్మ, శీలం నాగ మణి, టీబీ కోఆర్డినేటర్ ప్ర సాద్, మాధవరెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ శివ, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, బండారు కవిత, గండు ప్రశాంతి ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**గరిడేపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, చింతకాయల సైదులు యాదవ్ తెలిపారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యానికి గురై చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన గుండు వెంకటేశ్వర్లకు 60 వేలు, అమర గాని సైదయ్యకు 60 వేలు, గుండు మట్టమ్మకు 32,500, బాదే ధనమ్మకు 16 వేల రూపాయలు, గుండు అశోక్ కు 60 వేల రూపాయలు, ముత్తినేని సైదులుకు 60 వేల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. పేద కుటుంబానికి చెంది అనారోగ్యం బారిన పడి చికిత్స పొందిన వారికి సీఎం సహాయ నిధి తో ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ముత్తినేని సోమయ్య, జుట్టుకొండ అంజయ్య, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



**మోటకొండూర్, ఏప్రిల్ 08, ప్రభాత వార్త:**
పశువులకు తప్పని సరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సర్పంచ్ బెల్లి మల్లేశం యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిం చారని.అందులో భాగంగా మండల పరిధిలోని నాంచారి పేట గ్రామంలో బుధవారం ఆవులకు గేదెలకు కలిపి 145 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్ర మంలో పశు వైద్యాధికారి మహేందర్,ఉప సర్పంచ్ గంధమల్ల రేణుక,వార్డు సభ్యులు,పాడి రైతులు,మామిడి సాయి రెడ్డి,మామిడి వెంకటరెడ్డి, గంధమల్ల మహేందర్,గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వరి కోతలు ముమ్మరం



**మోటకొండూర్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**
మండలంలో యాసంగి వరి కోతలు ముమ్మరంగా సాగుతు న్నాయని,తక్షణమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బిజెపి మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రైతులు ఆరబెట్టిన పి ఎ సి ఎస్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా కొనుగోళ్లు చేపట్టాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. కొనుగోలుకు సంబం ధించిన యంత్ర పరికరాలు తగినన్ని రైతులకు అందుబాటులో ఉంచాలని, నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు పండించిన ధాన్యం ఎప్పటికప్పుడు కల్లాలకు చేరుకుంటున్నాయన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో అన్నదాతలు తమ ధాన్యాన్ని అమ్ము కోలేక తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, అన్నారు.మండల వ్యాప్తంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ కుంటే రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్ర మాలు చేపడతా మని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## మధ్యాహ్నం సమయంలో పని వేళలు తగ్గించాలి:

**ఆలేరు, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):**



మధ్యాహ్నం సమయంలో పారిశుద్ధ్య కార్మికుల పని వేళలను తగ్గించాలని, వారి ఆరోగ్యం భద్రత పట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని ఐఎఫ్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి అనిల్ డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు మున్సి పల్ కేంద్రంలో పట్టణ శుభ్రత కోసం కష్టపడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సి న అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో పని గంటలను తగ్గించడం, తాగునీరు, మజ్జిగ వంటి సదుపాయాలు కల్పించడం, అవసరమైన రక్షణ పరికరాలు అందించడం వంటి చర్యలు వెంటనే తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో పారిశుద్ధ్య కార్మికుల యాదగిరి, సంగి మహేష్, శంకరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## కురవిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



**రాజాపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**
రాజపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 1977 78 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు కురవిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. అదే బ్యాచ్ కు చెందిన మార్త చకినాల భద్రయ్య ఆతిథ్యం అందించారు. భద్రయ్య దంపతులు తోటి స్నేహితులకు స్వాగతం పలికి ఆయన సొంత ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. చదువుకున్న సమయంలో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువుల గుర్తుచేసుకొని వారి సేవలను కొనియాడారు. కలిసి భోజనాలు చేశారు. మొదటగా కురవి లోని శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో పాల్గొన్న విద్యార్థులందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఆతిథ్యమిచ్చిన భద్రయ్య దంపతులకు కృతజ్ఞతలు చెప్పారు.

## జహంగీర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



**తుర్కపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**
తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ తెలంగాణ ఉద్యమ నాయకుడు ఎండి జహంగీర్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి లు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జహంగీర్ తన గొంతుకతో ప్రజలను చైతన్య పరచాలని, ఆయన పాటలు ఉద్యమానికి ఊపిరి పోసాయని కొనియాడారు. ప్రజా గాయకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్ ప్రముఖ జర్నలిస్టు విరాహత్ అలీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్ ,నాయకులు, భూక్య రవి నాయక్, గుంటి శ్రీశైలం, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి ,ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



ప్రభుత్వం నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాలను అన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సోమల వెంకటేశం అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సబ్ సెంటర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ రుచిరా రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో మాతా సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. సందర్భంగా తల్లులందరినీ పరీక్షించి తగిన మందులు ,ఆరోగ్య సమస్యలు, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించి ఐరన్, క్యాల్షియం మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుహాసిని, ఎంపీహెచ్ఏ ఎం జానీ పాషా, ఆశావర్కర్ వరమ్మ, మహిళలు పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త

## శరత్ చంద్రకు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు...



**రాజాపేట, ఏప్రిల్ 8 ప్రభాతవా**
రాజాపేట మండల కేంద్రానికి చెందిన సట్టు శరత్ చంద్ర జిల్లా వైద్య శాఖలో జూనియర్ అసిస్టెంట్గా చక్కటి విధులు నిర్వర్తిస్తూ అందరి ప్రశంసలతో పాటు ప్రత్యేక అవార్డు అందుకున్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్స వం పురస్కరించుకొని జిల్లాస్థాయిలో వైద్యశాఖలో బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మనోహర్ బెస్ట్ అవార్డు ప్రశంస పత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ జిల్లా వైద్య శాఖలోని అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు. శరత్ చంద్రన్న అభినందించారు.

## కుంతల రోడ్డులకు మరమ్మత్తులు చేపట్టాలి



**రాజాపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**
మండలంలోని రఘునాథపురం నుంచి పొట్టిమర్రి వరకు వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారి ప్రయాణికులకు ఇబ్బందిగా మారినదని మరమ్మతులు చేపట్టాలని చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం డిమాండ్ చేశారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో బుధవారం ప్రజల సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, తాగునీటి సమస్య, రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తిస్థా యిలో అమలు చేయాలని ప్రజలు కోరినట్లు తెలిపారు. రఘునాథపురం గ్రామం నుండి దూది వెంకటాపురం, గౌరాయపల్లి, పొట్టిమర్రి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి రాజయ్య, ఎండి దస్తగిరి, కర్నాటి రాజేష్ చెన్న శ్రీనివాస్ వడ్లకొండ బాలస్వామి, రఘునాథపురం కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఎండి దస్తగిరి కర్నాటి రాజేష్ చెన్న శ్రీనివాస్ వడ్లకొండ బాలస్వామి పాల్గొన్నారు. పార్టీని ఆదరించి విరాళాలు పలువురు అందజేశారు

## బసంతాపురం లో ఐకెపి సెంటర్ ఏర్పాటు.

**రాజాపేట ఏప్రిల్ 8 ప్రభాతవార్త**
రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో నూతనంగా ఐకెపి సెంటర్ మంజూరి అయిందని, అందుకు కృషి చేసిన ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి బసంతపురం గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి, రైతులు, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో బసంతపురం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం లేనందువలన రైతులు తమ పండించిన ధాన్యమును ఇతర గ్రామాలకు తీసుకెళ్లి అమ్ముకోవడం చాలా ఇబ్బందులు కలిగాయని, కొంతమంది ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకోవడంతో రైతులు మోసపోవడం జరిగిందన్నారు. రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వడ్ల కొనుగోలు కేంద్రం మంజూరు చేయించారని చెప్పారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 08 (ప్రభాతవార్త)**

:గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామన్నగూడెం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న సూచించారు. బుధవారం మండలంలోని రామన్నగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇలాంటి శిబిరాల ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చని తెలిపారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవిందర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సిహెచ్ఓ బిచ్చునాయక్, ఏఎన్ఎంలు గిరిజ, శకుంతల, వార్డు సభ్యులు



మాగి మీనాక్షి , గంట రవి, ముఢావత్ తనేష్, స్రవంతి, ఆశా కార్యకర్తలు శైలజ, జయమ్మ, అరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు

# చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినచో కఠిన చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, ఏప్రిల్ 08 , ప్రభాతవార్త**

: జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సూర్యాపేట నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనల రిజిస్ట్రేషన్ చేయాలని, అర్హతలు వున్నవాటికి సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించినచో వాటిని మూసి వేయాలని అన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించే ఆసుపత్రులపై, వాటి ప్రాంగణాలను సీల్ చేయడంతో సహా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నవీకరించబడిన రికార్డులు, వైద్య బృందాలచే క్రమమైన తనిఖీలు మరియు అమలు కోసం పోలీసుల సమన్వయంతో నిర్వహించాలన్నారు. తనిఖీ చేసిన 10 రోజుల్లోగా నిబంధనలను పాటించని ఆసుపత్రులను సీల్ చేయడానికి



చర్యలు తీసుకోవాలి అన్నారు. పిసిపిఎన్ డిటి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, అన్ని రికార్డులను నవీకరించాలని అన్నీ ఆబార్షన్ ఆడిట్ చేయాలని, అబార్షన్ జరుగు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. తదుపరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా పెండెం వెంకటరమణ మాట్లాడుతూ జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి 23 ప్రొవిజినల్, 28 పర్మినెంట్ అనుమతులు ఇచ్చామని, 31 ఎస్టాబ్లిష్మెంట్స్ తిరస్కరించమని, అర్హతలేని వైద్యుల స్కానింగ్ సెంటర్ మూసివేశామని తెలిపారు. ఈ కారక్రమలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జిజి హెచ్ సూపరింటెండెంట్ శ్రావణ్ కుమార్, డా ప్రవీణ్ కుమార్, డా వెంకటేశ్వర్లు, ఐఎంఏ ప్రెసిడెంట్ డా ఆనంద్, డి డబ్ల్యు ఓ నర్సింహా రావు, డీఈఓ అశోక్, డిప్యూటీ డిఎంహెచ్వో డా చంద్ర శేఖర్, డా మాధవ్ కుమార్, ప్రోగ్రాం అధికారులు డా, కోటి రత్నం, డా ప్రసిద్ధ్, డా నాజియా, డా శ్రీశైలం, డిప్యూటీ డి ఇ ఎం సంజీవ్ రెడ్డి, ఉపేందర్, కల్యాణ్ పాల్గొన్నారు

# జాజిరెడ్డిగూడెంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహన

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 08 (ప్రభాతవార్త):**

జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి, సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ బింగి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామంలోని కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి నిపుణులైన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, మందులు అందించారు. అలాగే శస్త్రచికిత్స అవసరమైన వారికి సూర్యాపేటలోని లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేయించేందుకు ఏర్పాట్లు చేసి, ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పించారు. ఈ శిబిరాన్ని గ్రామానికి చెందిన సుమారు 250 మంది సద్వినియోగం చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో



ఉంచేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగ్ కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ కమటం స్వర్ణలత రాజు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఖాజా, విజయ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు నాగరాజు, సోమయ్య, నరేష్, బీక్షం నర్సయ్య, మల్లయ్య, వెంకన్న, రమేష్, మహిళలు ఎల్లమ్మ, మల్లమ్మ, యువత తదితరులు పాల్గొన్నారు

# గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది

**సూర్యాపేట, ఏప్రిల్ 08, ప్రభాతవార్త**

బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 14 నుండి 15 సంవత్సరాలలోపు ఉన్న బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను తీసుకోవాలని ఆయన సూచించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణలో ఈ వ్యాక్సిన్ ప్రభావవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. బాలికల ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు అవగాహన పెంచుకొని హెచ్‌పీవీ టీకా వేయించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. జిల్లాలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల మొత్తం 11,664 మంది బాలికలను గుర్తించినట్లు తెలిపారు. వీరందరికీ హెచ్‌పీవీ టీకా అందించే కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ చేపట్టిందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రితో టీకా వేస్తారని సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించి వాక్సిన్ వేయించాలని సూచించారు. ఈ కారక్రమలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జిజి హెచ్ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, డా,, ప్రవీణ్ కుమార్, డా,, వెంకటేశ్వర్లు, ఐఎంఏ ప్రెసిడెంట్ డా,,ఆనంద్, డి డబ్ల్యు ఓ నర్సింహారావు, డీఈఓ అశోక్, డిప్యూటీ డిఎంహెచ్వో డా,, చంద్ర శేఖర్, డా,,మాధవ్ కుమార్, ప్రోగ్రాం అధికారులు డా,, కోటి రత్నం, డా,, ప్రసిద్ధ్, డా,,నాజియా, డా,, శ్రీశైలం, డిప్యూటీ డి ఇ ఎం సంజీవ్ రెడ్డి, ఉపేందర్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

**తుంగతుర్తి. ఏప్రిల్ 8. ప్రభాతవార్త**

తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు దుగ్యాల రవీందర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఉద్యమకారులు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిపోయిందని, అయినప్పటికీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎనలేని ఉద్యమాలు, పోరాటాలు చేశారన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విస్మరించిందన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే అదే గతి పడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం, ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం, ప్రాణాలర్పించిన వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు, నెలకు రూ.25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు షేక్.జానీ, బానోతు భగవాన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సి.పి.ఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పై పెట్టిన కేసును ఉప సంహరించుకోవాలి

**తుంగతుర్తి . ఏప్రిల్ 8. ప్రభాతవార్త**

సీ.పీ.ఐ(ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు పై ఉపా కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ దర్యాప్తు సంస్థ (వి.తి) సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు పై దేశద్రోహ, ఉపా కేసులు ఉన్నాయని దర్యాప్తు నిమిత్తం ఈనెల 22వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. సిఆర్పిసి లోని సెక్షన్ 160 క్రింద కేసు నమోదు చేశామని అందులో తెలియజేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణిచివేయడం కోసం చేసిన కుట్ర అని ఆరోపించారు. ఆర్.ఎస్.ఎస్ అండదండలతోటి మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ, దళితులపై,స్త్రీలపై, మైనారిటీలపై నిరంతరము దాడులను కొనసాగిస్తూ మనువాదాన్ని పెంచి పోషిస్తున్న దుర్మార్గ కేంద్ర ప్రభుత్వం, ప్రశ్నించే గొంతుల నొక్కి వేయడం కోసం అనేక కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. పీడిత ప్రజా పక్షాన, అణగారిన వర్గాల ప్రయోజనం కోసం నిరంతరం పరితపించే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి కావడమే కామ్రేడ్ పోటు రంగారావు చేసిన దేశద్రోహ నేరమా అని ప్రశ్నించారు. జాతీయ దర్యాప్తు సంస్థ ఈ చర్యను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేసారు. ఇలాంటి అ ప్రజాస్వామిక చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కేసులను ఉపసంహరించుకోకపోతే రాబోయే పరిణామాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

# సంగీత హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అర్వపల్లి సర్పంచ్

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 08 (ప్రభాతవార్త):**

కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు డాక్టర్ చినపాక యాదగిరి, అర్వపల్లి వార్డు సభ్యురాలు మానసల కుమార్తె డాక్టర్ సంగీత (జనరల్ ఫిజీషియన్, షుగర్ స్పెషలిస్ట్) ఆధ్వర్యంలో సూర్యాపేట కుడకుడ రోడ్డులో "సంగీత హాస్పిటల్"ను బుధవారం ప్రారంభించారు. ఈ హాస్పిటల్‌ను కాంగ్రెస్ ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి సర్పంచ్ చిలంచర్ల విద్యాసాగర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉప సర్పంచ్ మామిడి శీను, వార్డు సభ్యులు మామిడి మల్లేశ్, లింగంపల్లి సైదులు, జాజిరెడ్డిగూడెం మండల సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజు, మాజీ ఎంపీటీసీ కనుకు శ్రీను, కొప్పోజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# నగదు దోపిడీ చేసిఇంటి దొంగ అరెస్ట్

**రూ. 9.10 లక్షల నగదు స్వాధీనం**

**ఒక కారు, 4 సెల్ ఫోన్లు, లాప్ టాప్, కెమెరాలు స్వాధీనం**

**చౌటుప్పల్ డి.ఎస్.పి మధుసూదన్ రెడ్డి**

**చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని కాటమయ్య కాలనీలో తాళం వేసి ఉన్న ఇంటిలో పట్టపగలు తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న రూ. 14. 20 లక్షల నగదును దొంగిలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా వేటపాలెం నంది నగర్ చెందిన నిందితుడి మిక్కిలి శాం రిచర్డ్ అలియాస్ వంశీ కృష్ణ (45) అరెస్టు చేసి అతని నుండి రూ. 9.10 లక్షల నగదును, హ్యుందాయ్ ఎక్సర్ కార్ ను, ఐఫోన్ 16 ప్రో మాక్స్, ఒప్పో మొబైల్ ఎఫ్ 25 ప్రో, హెచ్‌పి ల్యాప్‌టాప్, కానన్ కెమెరా, బ్యాటరీ లెన్స్, ఈఓస్ రెబెల్ జె6, 75300 ఎంఎం జూమ్ లెన్స్‌తో పాటు, అదనపు ఛార్జర్ బ్యాటరీ, మోటరోలా కీప్యాడ్ ఫోన్, మూడు చిన్న కడ్డీలు, శాంసంగ్ స్మార్ట్ మొబైల్ ను స్వాధీనం చేసుకున్నట్లుగా చౌటుప్పల్ డి.ఎస్.పి పటోళ్ళ మధుసూదన్ రెడ్డి తెలిపారు. అదే రోజు రాత్రి సుమారు 22:50 గంటలకు తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండటం గమనించారు. ఇంట్లోకి వెళ్లి చూడగా అల్మారాలోని బట్టలు చెల్లాచెదురుగా పడివుండి, అల్మారా తలుపు తెరిచి ఉంది. అల్మారాలో ఉంచిన రూ. 14.20 లక్షల నగదు కనిపించలేదు. గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లు గుర్తించి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యాదాద్రి భువనగిరి ఎస్ పి అక్షాంశ్ యాదవ్, అడిషనల్ ఎస్పి సిహెచ్ లక్షీ ్మనారాయణ ల ఆదేశాల మేరకు, చౌటుప్పల్ డీస్పీ మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి . మన్మధకుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ డి ప్రవీణ్‌బాబు, ఎస్సై కనకటి యాదగిరి, సిసిఎస్ ఎస్సై లు వనం సైదులు, బి కుమార స్వామి, హెడ్ కానిస్టేబుల్స్ నర్సిరెడ్డి, మల్లాం సందీప్, ఎం




భారద్వాజ్, ఉడుగు సైదులు, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ ఎస్ శ్రీనివాసన్, బాలస్వామి, పీసీ లు మహేశ్, సీతారాం, అశోక్, శ్రీకాంత్, ఎం సైదులు, పి సైదులు, జి గోపాల్, జి మహేశ్, ఎస్ ఉదయ్, విజేందర్, షేక్ మొహమ్మద్, బి నవీన్, వెంకటేష్ హెచ్ జి 890 కలిసి విచారణ చేపట్టి మండలంలోని ధర్మోజీగూడెం స్టేజి వద్ద నిందితుడు వంశీకృష్ణ ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా తన నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడిని అరెస్టు చేసి అతని నుండి నగదును, కారు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకొని నిద్దుర చూడండి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లుగా డి.ఎస్.పి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కేసులు వేగవంతంగా ఛేదించి నిందితుడిని అరెస్టు చేయడంతో పాటు అతని నుంచి దొంగలించిన నగదును స్వాధీనం చేసుకున్న ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తో పాటు ఎస్ఐలు, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించి రివార్డులను అందజేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఇన్స్పెక్టర్ మన్మధు కుమార్ తో పాటు ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు

# అంగన్వాడీలో సురక్షిత మాతృత్వపై అవగాహన

**బీబీనగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొండమడుగు లోని అంగన్వాడి కేంద్రంలో 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సురక్షి త మాతృత్వ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు అవగాహన కల్పించారు. క్రమం తప్పకుండా ఏ ఎన్ సి తనిఖీలు, పోషకాహారం, హెచ్ బి శాతం పర్యవేక్షణ,టిడి టికా, ఐఎఫ్ఎ ప్రాముఖ్యత, కాల్షియం మాత్రలు, ధ్యానం, సాధారణ ప్రసవం కోసం వ్యాయామాలు, అధిక ప్రమాదం ఉన్న గర్భాల పర్యవేక్షణ, జనన ప్రణాళిక, ప్రభుత్వ సంస్థలలో సురక్షి త ప్రసవం, ప్రసవనంతర సంరక్షణ, తల్లిపాలు పట్టడం, వ్యక్తిగత పరిశుభ్రత,హెచ్ బి ఎన్ సి పర్యవేక్షణపై



అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ కడెం పాండురంగం, వైద్యాధికారి శ్రావణ్ కుమార్,ఎచ్ఇఒ ప్రవీణ్ కుమార్, విజయ్ శ్రీ, సరిత, బాలమణి, లావణ్య, శోభారాణి అమల రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

# బాధలో ఉన్న కుటుంబానికి అండగా మబ్బు అబ్బాస్ ఫౌండేషన్‌మానవత్వానికి నిదర్శనం

**గుండాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

:యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం గుండాల గ్రామంలో అనారోగ్యంతో దార లక్షీ ్మ(55) మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కుటుంబం ఆవేదనలో మునిగిపోయిన ఈ సమయంలో మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ముందుకు వచ్చి తమ సేవాభావాన్ని చాటుకుంది.విషయం తెలిసిన వెంటనే ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ బాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ. 5016/ ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఫౌండేషన్ మండల ఇన్‌చార్జ్ మల్లెపాక పరుశురాములు బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాచిల్ల ఉపసర్పంచ్ పందుల రమేష్, దార రాజు, మల్లెపాక మదన్మోహన్, అనపర్తి లక్ష ్మణ్, గొల్లపల్లి సురేష్, మల్లెపాక నవీన్, అల్వాల రాజు, అల్వాల నాగన్న, అల్వాల నవీన్, అల్వాల శ్రీకాంత్, అనపర్తి బిక్షం, అనపర్తి రవి, మల్లెపాక మహేష్, అల్వాల అంజనేయులు, సురారం విక్రమ్



తదితరులు పాల్గొన్నారు"మానవ సేవే మాధవ సేవ" అనే లక్ష ్యంతో ముందుకు సాగుతున్న ఫౌండేషన్ సేవలను స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వైస్ చైర్మన్ బత్తిని భరత్, ప్రధాన కార్యదర్శి రామ్ పీకే, జాయింట్ సెక్రటరీ తాండ్ర రాజు, అలాగే మబ్బు సాగర్, మబ్బు సురేష్, మబ్బు సతీష్, యమగాని చందు, బండారి రమేష్, రచ్చ ఎలేందర్, బాకీ పరశురాం, మందుల రాజు, కందుకూరి చందు, అల్వల రాజు, రాంపాక చైతన్య తదితరులు సానుభూతి తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళలు అభివృద్ధిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 8 ప్రభాతవార్త.**

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సంఘం బంధం 2 వారితో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లింగా సమానత్వం ప్రభుత్వ సంక్షేమం పథకాలు యువత అభివృద్ధిపై మహిళలు అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం నాడు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ పురుషులు మహిళలు ఇతర లింగాల వారితో సంబంధం లేకుండా అందరి సమాన హక్కు బాధ్యతలు మహిళల సాధికారత వ్యవసాయ విద్యాలయం పై అవగాహన కలిగి ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళల పాత్ర చాలా కీలకమని అన్నారు. సామాజికంగా ఆర్థిక రంగాల్లో స్త్రీ పురుషులు సమాన హక్కులు పెంచుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో విపికే పి శ్యామల,సంఘ బంధం సభ్యురాలు పొన్నగాని జయశ్రీ, సరిత ,మాధవి ,లక్షి ్మ, మంజుల , జ్యోతి ,జే మంజుల, ఎన్ జ్యోతిలక్షి ్మ అండమ్మ తదితరులు పాల్గొన్నారు






# బాలింతలు,గర్భిణీ స్త్రీలు, తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**మోత్కు ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



బాలింతలు గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న అన్నారు. బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 11, 12 వార్డులలో ఏర్పాటుచేసిన జాతీయ సురక్షి త మాతృత్వ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడారు . ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ హేమంత గర్భిణీ స్త్రీలు బాలింత లకు వారు చేయించుకోవాల్సిన పరీక్షలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహారం ,కుటుంబ నియంత్రణ, నార్మల్ డెలివరీ యొక్క ఆవశ్యకత పలు విషయాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. వారికి ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మోత్కూరు మునిసిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, , 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న 12వ వార్డు కౌన్సిలర్ మెంట రమా మునిసిపల్ కమిషనర్ శ్రీ సతీష్ , దిదీశివీ శ్రీ యామిని, అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి సిహెచ్ఓ దేవకి , పి హెచ్ ఎన్ సబిత ఏఎన్ఎంలు సైదమ్మ రేణుక పర్వీన్, లీశిబీతి వెంకన్న, సంబంధిత అంగన్వాడీ టీచర్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు త్రాగునీరు అందించడమే లక్ష్యం



**బీబీనగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

:ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష ్యం అని సర్పంచ్ బింగి అలివేలు మంగా శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ చెడిపోవడంతో బుధవారం ఫిల్టర్ బాగు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పూర్తిస్థాయిలో స్వచ్ఛమైన శుభ్రమైన నీరు అందించాలని లక్ష ్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

# రాఘవపురం గ్రామంలో పాడువడ్డ ఇంట్లో ఇత్తడి సామాన్లు చోరికి ప్రయత్నం

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 8 ప్రభాతవార్త.**

ఆత్మకూరు ఎం మండలంలో రాఘవపురం గ్రామంలో బాసెట్టి మల్లయ్య ఇంట్లో ఎవరు లేని సమయంలో కొన్ని ఏళ్లుగా పాడు పడ్డా ఇంట్లో వలిగొండ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళలు కాగితాలు సీసాలు అమ్ముకునే వారు ఇంట్లో చొరబడి ఇత్తడి బాబుగోనులు స్టీల్ కు సంబంధించిన సామాన్లు దొంగిలించుకునే ప్రయత్నంలో ఉండగా గ్రామస్తులు పట్టుకున్నారు వెంటనే గ్రామస్తులు పోలీస్ స్టేషన కు ఫిర్యాదు చేస్తుండడంతో అందులో ముగ్గురు పారిపోయారు. మిగతా ముగ్గురిని గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్షీ ్మనారాయణ తెలిపారు,



# జిల్లా పరిపాలన బలోపేతం దిశగా అడుగులు

**భూభారతి నుంచి ఇసుక, ధాన్యం కొనుగోలు వరకు సమగ్ర సమీక్ష**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:జిల్లాలో పరిపాలనను కట్టుదిట్టం చేసే దిశగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. భూభారతి నుంచి ఇసుక రవాణా, ధాన్యం కొనుగోలు వరకు కీలక అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి సహా సంబంధిత శాఖల అధికారులతో విస్తృతంగా చర్చించారు. శాఖల వారీగా పనితీరును విశ్లేషిస్తూ లోపాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భూభారతి ద్వారా భూముల రికార్డులను క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించాలని, లోపాలను వెంటనే సరిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు పారదర్శక సేవలు అందించడంలో నిరక్ష ్యం సహించబోమని స్పష్టం చేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలను తక్షణమే పరిష్కరించాలని, గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని చర్యలు చేపట్టాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. సాధా బైనామాల అంశాలను చట్టపరంగా సమీక్షి ంచి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూడాలని చెప్పారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా ఖచ్చితమైన నమోదు జరగాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారుల పనితీరుపై కఠిన పర్యవేక్షణ ఉండాలని హెచ్చరించారు. మీ సేవ కేంద్రాల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సమయపాలన పాటిస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలన్నారు. ఇసుక రవాణాలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు పూర్తిగా ఆన్లైన్ విధానాన్ని అమలు చేయాలని, మన ఇసుక వాహనంబుకింగ్ వ్యవస్థను కచ్చితంగా పాటించాలని తహసీల్దార్లకు ఆదేశించారు. ప్రతి లావాదేవీ పారదర్శకంగా ఆన్లైన్‌లోనే జరగాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమయానికి ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మధ్య దళారుల జోక్యాన్ని అరికట్టి నేరుగా రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు మెరుగైన, పారదర్శక సేవలు అందించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పనితీరులో నిరక్ష ్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# వేసవి నీటి ఎద్దడిపై ముందస్తు ప్రణాళిక సిద్ధం

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



:జిల్లాలో వేసవికాలంలో తలెత్తే తాగునీటి సమస్యలను ముందుగానే అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆధ్వర్యంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026ను అమలు చేస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లాలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు అంచనాలు, ప్రణాళికాబద్ధ చర్యలు, నిరంతర పర్యవేక్షణతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల వారీగా తాగునీటి అవసరాలను విశ్లేషిస్తూ, నీటి కొరత తలెత్తే అవకాశాలు ఉన్న మండలాలు, గ్రామాలను ప్రత్యేకంగా గుర్తించారు. ఈ మేరకు రూ. 88.15 లక్షల అంచనాలతో యాక్షన్ ప్లాన్‌కు ఆమోదం తెలుపుతూ పరిపాలన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో అత్యవసర చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టనున్నారు. ఈ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ప్రధానంగా రైతుల వద్ద ఉన్న బోర్లను అద్దెకు తీసుకుని తాగునీటి సరఫరాను పెంచడం కీలక అంశంగా నిలిచింది. భూగర్భ జలాలు తగ్గిన ప్రాంతాల్లో ఇప్పటికే ఉన్న బోర్‌వెల్స్‌ను ఫ్లషింగ్ చేసి మళ్లీ వినియోగంలోకి తీసుకురావడం, అవసరమైన చోట్ల బోర్‌వెల్స్‌ను మరింత లోతుగా తవ్వడం (డీపెనింగ్) చేపట్టనున్నారు. తాత్కాలిక పైప్‌లైన్ల ఏర్పాటు ద్వారా నీటిని దూరప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. జిల్లాలో నీటి సరఫరా వ్యవస్థలో ఎక్కడైనా లోపాలు ఉన్నచో వాటిని తక్షణమే గుర్తించి మరమ్మతులు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మిషన్ భగీరథ పథకం కింద నడుస్తున్న పైప్‌లైన్ల ద్వారా నిరంతర నీటి సరఫరా కొనసాగేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పాడైన మోటార్లు, లీకేజీలు, విద్యుత్ సరఫరా అంతరాయం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రతి మండలంలో ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసి, రోజువారీగా నీటి పరిస్థితులను సమీక్షి ంచే విధంగా కార్యాచరణ రూపొందించారు. మండల స్థాయిలో అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కార చర్యలు చేపట్టేలా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా కూడా తాగునీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని ప్రజల్లో నీటి వినియోగంపై అవగాహన పెంచడం కూడా ఈ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా కొనసాగుతోంది. నీటిని వృథా చేయకుండా సంరక్షణతో వినియోగించాలనే సందేశాన్ని గ్రామస్థాయిలో ప్రచారం చేస్తున్నారు. పంచాయతీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ పనులను వేగవంతంగా ప్రారంభించి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. యాక్షన్ ప్లాన్ అమలు బాధ్యతలను మిషన్ భగీరథ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ పి. కరుణాకరన్‌కు అప్పగించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షి స్తూ అవసరమైన మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు. జిల్లాలో ఎటువంటి ప్రాంతంలోనైనా తాగునీటి సమస్య తలెత్తకుండా సమగ్ర చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష ్యమని జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది. ముందస్తు ప్రణాళిక, సమన్వయంతో అమలు చేస్తున్న ఈ సమ్మర్ యాక్షన్ ప్లాన్ జిల్లాలో నీటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు దోహదపడనుంది

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:**

అనుముల మండలం యాచారం గ్రామ పరిసర ప్రాంతాల్లో మంగళవారం అర్ధరాత్రి హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పేకాట స్థావరాలపై దాడి దాడి చేసి పలువురిని అరెస్టు చేశారు. ఈ దాడిలో యాచారం గ్రామానికి చెందిన ఇరిగి శ్రీను, సింగారపు దాసు, వేముల కోటయ్య, గుంజ ముత్యాలు, ఇరిగి రామకృష్ణలు పట్టుబడగా చిట్టిమల్ల నాగయ్య పరారైనట్లు పేర్కొన్నారు. పట్టుబడిన వారి నుంచి 2500, నగదు ఫోన్పే ద్వారా 13 వేలు, 6 మొబైల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు, 52 పేకాటకార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై తెలంగాణ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ప్రజలు ఇలాంటి అక్రమ కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## రేషన్ బియ్యంలో తరుగు.. డీలర్ల ఆవేదన

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త**





:చిట్యాల మండలంలోని గ్రామాలకు చౌకధర దుకాణాలకు సరఫరా అయిన రేషన్ బియ్యంలో తరుగు ఉన్నట్లు డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 50 కిలోలు ఉండాల్సిన బస్తాల్లో 4 నుంచి 5 కిలోల వరకు తరుగు వస్తోందని, మొత్తం సరఫరాలో గణనీయమైన నష్టం జరుగుతోందని డీలర్లు వాపోతున్నారు. ఈ లోటు కారణంగా లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో బియ్యం అందించడం కష్టంగా మారుతోందని, తమపై అనవసర ఆరోపణలు వచ్చే పరిస్థితి ఏర్పడుతోందని డీలర్లు చెబుతున్నారు. సరఫరా దశలోనే ఈ సమస్య తలెత్తుతోందని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని ఓ చౌకధర దుకాణంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అక్కడికి సరఫరా అయిన బస్తాలో 50 కిలోలు ఉండాల్సిన బియ్యం కేవలం 46 కిలోలే ఉన్నాయి. ప్రభుత్వం సరఫరా చేసిన ఎక్కువ బస్తాల్లో ఇలాంటి లోటు ఉంటే లబ్ధిదారులకు ఎలా సరఫరా చేయాలనే దానిపై తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గోదాములు, రవాణా వ్యవస్థపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు కోరుతున్నారు. అలాగే డీలర్లకు నష్టం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు

**వార్తా ప్రభావం**

## స్పందించిన రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**ఐ అండ్ పి ఆర్ వెబ్ సైట్ లో గుండాల మండలాన్ని చేర్చిన అధికారులుతొలగిన**

**జర్నలిస్టుల సమకృతజ్ఞతలు తెలిపిన టియు డబ్ల్యూ జె జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ఐ అండ్ పి ఆర్ వెబ్‌సైట్‌లో గుండాల ఎక్కడ..?" అనే శీర్షికతో బుధవారం వార్తలో వెలువడిన సంచలన కథనం ప్రభావం చూపింది. ఈ వార్త రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారడంతో ప్రెస్ అకాడమీ చైర్మన్ ఏ .శ్రీనివాస్ రెడ్డి తక్షణమే స్పందించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు అధికారిక వెబ్‌సైట్‌లో గుండాల మండలం లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైందని స్పష్టమైంది. ఈ పరిణామాలపై టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు యంబ నరసింహులు, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, యూనియన్ అక్రిడేషన్ కమిటీ సభ్యులు వెలిమినేటి జహంగీర్ సహా జర్నలిస్టు సంఘ నాయకులు రాష్ట్ర ప్రశాకాడమీ చైర్మన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమస్యను బయటపెట్టి పరిష్కార దిశగా నడిపినందుకు వారు మీడియాకు తెలిపారు. ఒక వార్తే అధికారులను కదిలించగలదని, వ్యవస్థలో మార్పులు తీసుకురాగలదని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. జిల్లా స్థాయిలో ఈ పరిణామం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## పదోన్నతి పై యాదాద్రి డిపిఓ బదిలీ

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా డిపిఓ ఏ. విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిగా సూర్యాపేట జిల్లాకు బదిలీ అయ్యారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వాణలో డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి క్రియాశీల పాత్ర పోషించి అధికారుల మన్నలను అందుకున్నారు. జిల్లాలో కీలక పదవిలో ఉన్న డిపిఓ ఏ. విష్ణువర్ధన్ రెడ్డి పదోన్నతి పొందుతూ సూర్యాపేట జిల్లాకు గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిగా బదిలీ కావడం జిల్లాలో చర్చనీయాంశమైంది. ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన చూపిన చురుకుదనం, సమర్థవంతమైన ప్రణాళికతో ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయడంలో ముఖ్యపాత్ర పోషించారు. ఎన్నికల సమయంలో ఎదురైన సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటూ అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేయడంలో ప్రతిభ కనబరిచారు. పరిపాలనా నైపుణ్యం, క్రమశిక్షణతో పనిచేసే అధికారిగా గుర్తింపు పొందిన విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో కూడా ప్రత్యేక ముద్ర వేశారు. సేవలనుగుర్తించినఉన్నతాధికారులు పదోన్నతితో పాటు కీలక బాధ్యతలను అప్పగించడం విశేషం. డిపిఓ బదిలీతో జిల్లా పరిపాలనలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. కొత్త అధికారిని నియమించేవరకు బాధ్యతలపై ఆసక్తి నెలకొంది.